



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 261 పేజీలు : 10+4 వెల : 6.50



కాంగ్రెస్, లెఫ్ట్ పొత్తు దసరా తర్వాతే ఫైనల్ 2లో

ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు మద్దతు: బ్రిటన్ 5లో




## 'ధరణి' ధనికులకే



పెద్దపల్లిలో గురువారం జరిగిన విజయభేరి సభలో అభిమానులు ఇచ్చిన గదతో రాహుల్

సభకు హాజరైన ప్రజలు

### కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడి

వేల ఎకరాల పేదల భూములు కాజేసిన కెసిఆర్

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

పెద్దపల్లి విజయభేరి సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్


కాంగ్రెస్ రాగానే 'గ్యారెంటీ' పథకాల అమలు: రాహుల్ 2లో


**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ విజయభేరి యాత్రలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఐసిసి జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ధరణి పోర్టల్ ధనికుల కోసమేనని, అంతేగాకుండా పేదల భూములు వేల ఎకరాలు స్వాధీనం చేసుకొని రాచరిక పాలన చేస్తున్నాడని ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. అంతేగాకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్ష కోట్లు దండుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ ≫2



### నేడు దుబ్బాకకు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ



**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ముందస్తు ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి స్మృతి ఇరానీ తెలంగాణలో పర్యటించి విస్తృత ప్రచారంలో పాల్గొనున్నట్లు బిజెపి అధికార ప్రతినిధి గుజ్జుల ప్రేమేంద ర్‌రెడ్డి వెల్లడించారు. ≫2

### కాంగ్రెస్ బస్సు యాత్రకు చిన్న బ్రేక్!

**హైదరాబాద్, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** ఆర్మూర్ సభతో అర్ధాంతరంగా రాహుల్ బస్సు యాత్ర రేపు ఆగిపోతుంది. ఆర్మూర్ సభ తరువాత నిజామాబాద్‌లో నిర్వహించాల్సి న సభ అనివార్య కారణాలతో వాయిదా వేశారు. ఆర్మూర్ సభ తరువాత రాహుల్ హైదరాబాద్‌కు చేరుకొని ఢిల్లీకి వెళ్ళనున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. రేపు ఉదయం ఎనిమిదిన్నరకు వి పార్క్ హోటల్ నుంచి బయలుదేరనున్నారు. ≫2

### ఛత్తీస్‌గఢ్‌కు స్టార్ క్యాంపెయినర్‌గా బండి సంజయ్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎంపి బండిసంజయ్ పాల్గొననున్నారు. ఛత్తీస్‌ఘడ్ మొదటి దశ పోలింగ్‌లో పాల్గొనేందుకు బిజెపి నాయకత్వం స్టార్ క్యాంపేనర్‌ల జాబితాను ప్రకటించింది. మొత్తం 40 మంది పేర్లతో జాబితాను ప్రకటించారు. అందులో ప్రధానమంత్రి నరేంద్రమోడి, జాతీయ అధ్యక్షులు నడ్డాతో పాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నితిన్‌గడ్కారి, ఓంప్రకాష్‌తో పాటు ముఖ్యమంత్రి యోగి ≫2

### నడ్డా నివాసంలో బిజెపి అగ్ర నేతల భేటీ

నేడు అభ్యర్థుల ప్రకటన?

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికకై బిజెపి అధిష్టానం కీలక సమావేశం నిర్వహించింది. ఈ మేరకు గురువారం జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నివాసంలో తెలంగాణ కోర్ గ్రూప్ నేతల సమావేశం నిర్వహించారు. పార్టీ అగ్రనేతలు, తెలంగాణ రాష్ట్ర నాయకులు సమావేశమైన చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా సమావేశం అయ్యారు. ఈసమావేశంలో రాష్ట్రఇంచార్జులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్, ఎన్నికల ఇంచార్జి ప్రకాష్ జావడేకర్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, డికె అరుణ, లక్ష్మణ్, బండి సంజయ్, ఎమ్మెల్యేల ఈటల రాజేందర్‌లు పాల్గొన్నారు. తెలంగాణ అభ్యర్థులపై దాదాపు కసరత్తు పూర్తిచేశారు. ప్రచార సరళిని ముమ్మరం చేయడంతో పాటు అభ్యర్థుల ఎంపికపై కీలకంగా చర్చించారు. శుక్రవారం జరిగే కేంద్ర ఎన్నికల కమిటీలో అభ్యర్థులను ఫైనల్ చేయడంలో పాటు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

### బంగ్లాపై భారత్ గెలుపు

7 వికెట్ల తేడాతో టీమిండియా ఘనవిజయం

సెంచరీ చేసిన విరాట్ కోహ్లీ

7లో



## సిఎం సీటుపై ఎందరి కన్ను?

### కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశావహులు

### జానారెడ్డిలోనూ చిగురించిన ఆశలు

### ఇప్పటికి సిఎం అభ్యర్థులు ఏడుగురు సిద్ధం



**హైదరాబాద్, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయావకాశాలు మెరుగుపడుతున్నకొద్దీ ముఖ్యమంత్రి రేసులో ఉండే నాయకుల సంఖ్య నానాటికి పెరిగిపోతున్నది. తెలంగాణ విజయభేరి విజయవంతం కావడంతో పాటు కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలపై తెలంగాణ సమాజంలో చర్చ జరుగుతుండటంతో అధికారంలోకి చేరువలో వున్నామనే ధీమా పెరిగిపోయింది. ఆరు గ్యారెంటీలు- ఆరుగురు ముఖ్యమంత్రి అభ్యర్థులు అనే అంశంపై తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరుగుతోన్నది. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదిని స్థల నిర్ణయం కూడా అపుడేనిర్ధారించారు. సోనియా గాంధీ జన్మదినం రోజున డిసెంబర్ 9న ఎల్‌బి స్టేడియంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసున్నట్లుగా ఆశావాహులు అపుడే కలలు కూడా కంటున్నారు. సీనియర్ నేత జానారెడ్డి ముఖ్యమంత్రి పదవి తనను వెతుక్కు వస్తుందని బహిరంగసభలోనే ప్రకటించి అందరిని ఆశ్చర్యంకు గురిచేశారు. ప్రత్యక్షరాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని చెప్పి ఇపుడు మనసు మార్చుకొని ఈ విధంగా మెలికపెట్టడం కొంత మందికి మింగుడు పడటంలేదు. పార్టీలో కాంగ్రెస్ కుర్చీపై పోటి ఎక్కువగా వున్నపుడు తనలాంటి సీనియర్‌కు సిఎం పదవి లభించే అవకాశం వుంటుందని, అదిష్ఠాన పెద్దలకు తనపట్ల ఎంతో గౌరవ భావం వుందని సోనియాగాంధీకి తనపై నమ్మకం వుందని జానారెడ్డి బలంగా నమ్ముతున్నారు. నాగార్జునసాగర్‌లో ఎమ్మెల్యేగా గెలిచిన కొడుకును రాజీనామా చేయించి అయినా లేదంటే ఎమ్మెల్సీ పదవి సంపాదించైనా సిఎం బెర్త్ సిద్ధం చేసుకోవచ్చనే కార్యచరణతో ఆయన ఉన్నట్లు అనుచరులు చర్చించుకొంటున్నారు.

'తెలంగాణ అంతటా ఉమ్మడి రాష్ట్రంలో ≫2

## 80 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా?



గురువారం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### కాంగ్రెస్ పార్టీని రాహుల్ బిజెపికి అమ్మేస్తడు

### కెసిఆర్ లాంటి నేత శతాబ్దానికి ఒక్కడే: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్19:** శతాబ్దానికి ఒకడు వస్తడు కెసిఆర్ లాంటి నాయకుడు... అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్, ప్రజలు మంచిగానే ఉన్నారని, మధ్యలో ఉన్న తెల్ల అంగీలు వేసుకునే రాజకీయ నాయకులతోనే సమస్య ఉందని ఓ పెద్దాయన చెప్పినట్లు కెటిఆర్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్దిదారుల కృతజ్ఞత సభలో కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. కెటిఆర్ ఏం చెప్పారంటే.. సిరిసిల్లలో శంకరయ్య అని ఓ పెద్ద మనిషి ఉంటడు. ఆయనను మొన్న అడిగిన.. ఎట్లున్నది సర్... ఎలక్షన్లు వచ్చినవి కదా అని అడిగిన. ఆయన నవ్వుకుంటూ ఇట్ల చెప్పిండు. మీరు ఏం అనుకోరు కదా నేను చెప్తే అన్నడు.. నేనేం అనుకోనని చెప్పిన. సర్ నిజంగా చెప్తున్నా.. పైన కెసిఆర్ మంచిగనే ఉన్నడు.. కింద ప్రజలు మంచిగనే ఉన్నరు. ఆయనకు,వాళ్లకు లింకుంది. మధ్యల మీతెల్ల అంగీలు వేసుకున్నోళ్లతోనే సమస్య ఉంది సర్ అని చెప్పిండు. రాజకీయ నాయకులతోనే. మధ్యల ఉన్నోళ్లతోనే సమస్య ఉంది సర్ అని చెప్పిండు. అలుగుడు గులుగుడు ఏమన్న ఉంటే మీ దగ్గర్నే ఉన్నది తప్ప.. ప్రజల్లో ఏం లేదు సర్... ప్రజలంతా మంచిగనే ఉన్నరు. ప్రజలు సుభిక్షంగా ఉన్నరు. రైతులు,మహిళలు,దివ్యాంగులు సంతోషంగా ఉన్నరు. కెసిఆర్ పరిపాలనలో అందరూ సంతోషంగా ఉన్నరు. ఏమన్న పంచాయతీ ఉంటే రాజకీయ నాయకుల్లోనే ఉంది. నాకు పదవి రాకపోయే ≫2





*Terms and conditions apply. *Benefits up to differs from model to model and is inclusive of consumer offer, offer valid till 15 OCT'23, exchange bonus and maximum corporate offer. ^Warranty cover for 3 years/ 1 Lakh km, whichever ends earlier. Images and illustrations are indicative and for information purposes only. All features/specifications are not available in all variants and may vary for different variants. Specifications/features are subject to change without prior information. Colours may vary due to printing limitations. Local taxes and octroi extra. *Lower EMI would only be if existing car is traded for new car and is the vlaue given by our channel partner if agreed by the customer us used as a downpayment for new car purchase, thereby reducing the loan amount and hence EMI. * Fair Value is a value as determined by our channel partner through a free and fair assessment of existing car given for evaluation. The price offered is dependent on multiple factors such as condition of existing car, age, mileage, color, market dynamics, statutory taxes etc. *Gold coin offer valid for deliveries before 24th Oct 2023. All offers from dealers.

**VENKATARAMANA MOTORS** Gachibowli: 7506025311; ECIL, Kushaiguda: 7506025339; Vanastalipuram: 7506025358; Jubilee Hills: 8879334329; Kukatpally: 8879221046; Vikarabad, Tandur: 8879208240

**JASPER INDUSTRIES** SD Road, Secunderabad: 9619024718; Narsingi: 8879152707; Chandrayangutta: 9167450755

**ORANGE AUTO** Attapur: 9167473372; Erragadda: 7506025174; Medchal: 8291244717; Kharkana, Medak: 7506025493

**PRATHAMMALIK AUTOMATRIX** Banjara Hills: 8291058022; Boduppal: 9000979494; Financial District (Near Q City): 9167090503

**SELECT CARS** Nagole: 7506025176; Chandanagar: 7506025180; Begumpet: 7506025220; Bachupally: 9167413840; Karmanghat: 9619083948

**MALIK CARS** Malakpet: 7506025166; Himayathnagar: 7506025158; Bowenpally: 7506025486

**TEJASWI AUTOMOBILES** Hi Tech City, Madhapur, Sangareddy, Siddipet, Zaheerabad: 7506025271; Tolichowki: 8879186915

Service: Kondapur, ECIL, Tolichowki, Bowenpally, Hi-tech City, Sangareddy, Zaheerabad, Siddipet, Sanathnagar, Uppal, Kompally, Tadbund, Secunderabad, Hafeezpet



గురువారం మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయభేరి బస్సుయాత్రలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. చిత్రంలో పిసిసి చీఫ్ రేవంత్, ఠాక్రే, శ్రీధర్‌బాబు తదితరులు



గురువారం సింగరేణి కార్మికులతో ముచ్చటిస్తున్న రాహుల్ గాంధీ

# కాంగ్రెస్ రాగానే 'గ్యారెంటీ' పథకాల అమలు: రాహుల్

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు నేడు దొరల తెలంగాణ కు ప్రజల తెలంగాణకు మధ్య పోటీ జరుగుతుందని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లను కెసిఆర్ కుటుంబం దోచుకుందని దోచుకున్న సొమ్మును దాచుకున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. విజయభేరి బస్సు యాత్రలో భాగంగా గురువారం ఆయన మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన రోడ్డుషోలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని పెట్రోల్‌బంక్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్‌షో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఇచ్చిన తెలంగాణను తెలంగాణ ప్రజలు దొరల చేతిలో పెట్టడంతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలు అన్ని ఒక్కటే అన్నారు. కెసిఆర్ ప్రధాని మోడి వద్ద చేతులుకట్టుకుని నిలుచుని ప్రధాని చెప్పిన పనులు అన్ని ఇక్కడ చేస్తున్నాడన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఈసారి ఆదరించాలని ఆయన కోరారు. సోనియాగాంధీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చినవి నేడు అమలు చేస్తున్నామని ఆదేవిధంగా తెలంగాణలో అమలు చేస్తామన్నారు. నరేంద్రమోడి ఎన్నికల సమయంలో ప్రతి మహిళలకు రూ.15లక్షలు అందిస్తామన్నారు. నల్లధనాన్ని తీసుకవస్తానని చెప్పారు కాని వాటిని మరిచిపోయారన్నారు. ఆదేవిధంగా తెలంగాణలో కెసిఆర్ కూడ అబద్దాలు ఆడి ఎన్నికల్లో గెలిచారన్నారు. తెలంగాణలో యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం ఇవ్వటం లేదన్నారు. అధికంగా గ్యాస్ ధరలు, బస్‌ధరలు పెంచి ప్రజలనుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి రాగానే మొదటి రోజునుండే మహిళలకు ప్రతినెల రూ.2,500, గ్యాస్‌సిలెండర్ రూ.500, తెలంగాణ ఆడపడుచులందరికి ఉచితంగా ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించేవిధంగా చూస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. కర్నాటకలో ఇచ్చిన హామిలకు అమలు చేస్తున్నామని ఆయనఅన్నారు. కాంగెస్ అధికారంలోకి రాగానే పేదవారిని అన్నింటిలో బాగస్వామ్యం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అధిక మోజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

**కెసిఆర్ ఓటమి పక్కా**

**కాటారం:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన ప్రోగ్రాం చేపడతామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. దేశంలో కులాల వారిగా గణాంకాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ కోటలో ఉన్న వారిలో 5 శాతం మంది కూడా ఓబీసీ అధికారులు లేరని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా కులగణన చేపట్టేందుకు సుముఖంగా లేదని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన కార్యక్రమం నిర్వహిస్తామని ఇదే పద్ధతిన తెలంగాణలో కూడా అధికారంలోకి రాగానే అవలంభిస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఎన్నికల్లో సైతం ప్రజల ఆదరాభిమానాలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉందని, రాబోయేది కాంగ్రెస్ ఖం అని రాహుల్ పునరుద్ఘాటించారు. కెసిఆర్ కుటుంబం అనేక అవినీతికి పాల్పడుతూ కోట్లాది రూపాయల సంపదను దోచుకుంటుందని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలపై కెసిఆర్ కుటుంబంపై ఈడీ, సీబీఐల చేత అవినీతి ఆరోపణలపై ఎందుకు విచారణ చేపట్టడం లేదన్నారు. రాబోయే రోజుల్లో అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపడతామని, ప్రజా సంపదను దోచుకున్న వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ దేశ ప్రజలతో ఉన్న సంబంధం కుటుంబ పరివార బంధం అని రాజీయ బంధం కాదని అన్నారు. తెలంగాణలో 6గ్యారంటీ పథకాలతో అధికారాన్ని అందుకోబోతున్నామని, ప్రజలకు సేవలను అందించుటకు కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని రాహుల్‌గాంధీ కోరారు. కార్యక్రమంలో భాగంగా రాహుల్‌గాంధీకి మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాదరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయం చాయచిత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పక్షనేత మల్లు భట్టివిక్రమార్క, మండల కాంగ్రెస్ అద్యక్షులు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా సరిహద్దులోని మంథని నియోజక వర్గం మేడిపల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. దారి పొడువునా మహిళలు కోలాటాలు, ప్రదర్శనలు చేస్తూ మంగళ హారతులతో పూల వర్షం కురిపించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:19/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 639875
2nd Prize Rs.7000/- 88840
3rd Prize Rs.3500/-
13806 19440 22597 25279 41519
41675 45271 46379 76772 92920
4th Prize Rs.200/-
1177 1591 2489 4240 4269 4874 5783
6896 9862 9865
5th Prize Rs.100/-
1835 2436 3672 4608 5275 5517 5771
7030 8362 9902
6th Prize Rs.50/-
0121 1153 2754 3833 5332 7174 8857
0177 1219 2820 3847 5353 7364 8872
0211 1290 2870 3848 5414 7388 9086
0250 1481 2881 3861 5466 7443 9230
0302 1502 2951 4134 5518 7580 9248
0605 1654 3048 4233 6015 8030 9396
0634 1808 3138 4651 6107 8086 9644
0636 1911 3187 4774 6255 8104 9651
0666 2150 3205 4812 6607 8138 9825
0823 2314 3413 4822 6682 8171 9957
0869 2358 3688 4997 6734 8215
0945 2403 3717 5067 6753 8374
1034 2575 3720 5104 6893 8404
1096 2670 3805 5162 6987 8458
1140 2746 3813 5173 7068 8505

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 768359
2nd Prize Rs.7000/- 13450
3rd Prize Rs.3500/-
15943 28882 30376 42439 46882
55820 62765 64341 97279 97655
4th Prize Rs.200/-
1678 1868 3218 6017 7813 7893 7959
8281 8714 8937
5th Prize Rs.100/-
0319 1354 2142 4468 4760 5297 5768
7074 8867 9089
6th Prize Rs.50/-
0024 1564 2833 4949 6048 7537 9168
0051 1653 2834 5146 6067 7570 9307
0056 1986 3249 5225 6110 7617 9366
0260 2023 3398 5262 6228 7684 9531
0467 2206 3417 5272 6573 7842 9597
0568 2234 3445 5285 6586 7914 9693
0702 2286 3744 5301 6659 7968 9809
0832 2528 3955 5335 6729 8028 9858
0898 2626 4052 5589 6786 8222 9879
1026 2627 4306 5618 7092 8294 9972
1207 2705 4373 5693 7202 8317
1258 2716 4421 5782 7331 8472
1481 2725 4475 5809 7389 8682
1534 2790 4511 6029 7426 8837
1540 2823 4887 6044 7440 8948

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:19/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 581187
2nd Prize Rs.7000/- 97692
3rd Prize Rs.3500/-
05324 22428 29099 53128 58509
65042 74527 83096 88469 92744
4th Prize Rs.200/-
0462 1552 2988 4493 4707 6005 7256
7917 9541 9890
5th Prize Rs.100/-
0015 1648 3840 4783 5909 6330 6391
7173 8710 9497
6th Prize Rs.50/-
0000 1476 2600 4480 5624 6759 8350
0096 1551 2746 4604 5652 6776 8366
0098 1632 3286 4642 5740 6888 8385
0153 1837 3357 4754 5744 6923 8431
0738 1908 3597 4766 5814 7090 8612
0786 2037 3662 4825 5889 7303 8685
0813 2103 3687 4845 5917 7310 8866
0888 2196 3739 4857 6000 7464 8963
1068 2243 3744 5005 6010 7514 9095
1084 2264 3922 5234 6116 7722 9172
1085 2265 4010 5328 6186 7810
1108 2507 4076 5332 6219 8067
1319 2513 4137 5412 6410 8081
1338 2532 4321 5424 6433 8112
1403 2599 4441 5525 6504 8142

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 145211
2nd Prize Rs.7000/- 54817
3rd Prize Rs.3500/-
05143 08932 22544 32272 38297
41453 49455 86536 88758 95108
4th Prize Rs.200/-
0040 0661 0873 2035 2626 2738 3220
5179 6296 8521
5th Prize Rs.100/-
0282 1213 3531 3972 4123 4449 5172
5728 8628 9333
6th Prize Rs.50/-
0000 2279 3347 4388 5752 7043 8906
0086 2295 3366 4476 5918 7081 8976
0094 2360 3440 4605 5969 7258 9085
0156 2466 3481 4621 5997 7489 9119
0202 2482 3545 4649 6309 7536 9197
0257 2498 3547 4650 6423 7712 9320
0262 2664 3705 4691 6645 7994 9476
0298 2859 3887 4746 6738 8018 9611
0589 3040 3927 5034 6775 8064 9698
0850 3052 3930 5081 6778 8145 9748
1421 3150 3964 5224 6849 8183
1680 3211 4048 5423 6857 8451
1748 3217 4225 5488 6881 8560
2182 3278 4356 5529 7002 8671
2196 3284 4358 5588 7022 8753

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:19/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 888400
2nd Prize Rs.7000/- 84028
3rd Prize Rs.3500/-
01727 02042 28339 31215 47205
47373 51615 71511 76726 80965
4th Prize Rs.200/-
1634 1686 4251 4349 5655 7110 7312
7771 9281 9796
5th Prize Rs.100/-
3253 3640 4268 4886 4978 5687 5833
6764 9176 9629
6th Prize Rs.50/-
0045 1691 2729 4866 6332 7583 9130
0047 1764 3025 4904 6348 7585 9140
0049 1784 3111 4926 6408 7780 9198
0286 1850 3349 4966 6439 7829 9302
0347 1876 3391 5303 6977 7970 9495
0475 1877 3398 5396 7004 8105 9647
0815 1956 3511 5559 7011 8159 9795
0909 2002 3560 5569 7085 8225 9827
0964 2004 3961 5576 7230 8228 9933
1156 2302 4210 5591 7405 8332 9987
1259 2382 4317 5685 7436 8411
1262 2443 4394 5694 7444 8480
1529 2485 4423 5702 7501 8866
1537 2498 4623 6188 7508 8933
1654 2561 4697 6289 7531 9065

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475573
2nd Prize Rs.7000/- 62313
3rd Prize Rs.3500/-
11481 36207 37036 51607 54137
55806 58564 87312 93705 95227
4th Prize Rs.200/-
0800 1427 3225 6629 7060 7169 7635
8159 9303 9448
5th Prize Rs.100/-
2404 3257 3439 3449 3506 3556 6755
9330 9749 9922
6th Prize Rs.50/-
0010 1132 2683 4163 5644 7293 9064
0168 1371 2793 4307 5719 7825 9331
0503 1445 2901 4418 5737 7970 9362
0505 1461 3010 4639 5953 8045 9507
0587 1473 3076 4708 5981 8174 9578
0652 1619 3263 4834 6026 8342 9703
0660 1628 3273 4886 6211 8351 9737
0920 1848 3379 4966 6406 8450 9791
0937 1938 3516 5058 6530 8463 9938
0944 2101 3643 5074 6585 8515 9985
0969 2128 3648 5116 6649 8571
1011 2169 3729 5127 6677 8591
1056 2560 3814 5509 6892 8951
1057 2567 3894 5518 7183 9011
1107 2681 3979 5533 7208 9035

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:19/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 641296
2nd Prize Rs.7000/- 69954
3rd Prize Rs.3500/-
03812 05742 18304 26381 35623
42621 50898 65911 71305 81657
4th Prize Rs.200/-
0218 1921 1946 3020 3388 4145 4950
7142 8319 9669
5th Prize Rs.100/-
0202 1767 4200 5580 5906 6110 6675
6784 7569 9024
6th Prize Rs.50/-
0125 1419 2741 3984 5655 7285 8394
0213 1563 2789 3989 5753 7334 8486
0294 1712 2906 4142 6039 7395 8604
0322 2046 2985 4302 6422 7603 8775
0324 2103 3012 4344 6477 7686 8797
0462 2210 3396 4371 6541 7699 8956
0477 2261 3423 4563 6660 7700 9138
0624 2324 3497 4787 6661 7728 9398
0688 2340 3578 4872 6693 7765 9626
0790 2400 3602 5017 6757 7789 9637
0865 2449 3656 5190 6764 7844
0890 2470 3686 5211 6780 8005
1065 2586 3692 5297 6821 8115
1353 2660 3779 5499 6868 8121
1395 2700 3976 5520 7066 8355

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 386904
2nd Prize Rs.7000/- 46876
3rd Prize Rs.3500/-
02845 07886 28044 33868 50225
54925 59286 59586 90556 96793
4th Prize Rs.200/-
0397 1060 1258 2362 2835 6092 8027
8131 8348 9403
5th Prize Rs.100/-
1034 1414 3812 4134 5560 6042 6077
6358 6871 6986
6th Prize Rs.50/-
0028 1366 2826 4881 6578 7975 9306
0091 1518 2871 4896 6601 7993 9315
0180 1566 2942 5239 6624 8144 9372
0226 1795 2962 5322 6818 8151 9619
0274 1834 3047 5596 6859 8303 9676
0400 1893 4082 5635 6887 8306 9694
0470 2007 4129 5794 7038 8392 9731
0527 2297 4140 5830 7068 8445 9891
0572 2343 4166 5889 7071 8585 9939
0632 2451 4185 6024 7378 8591 9941
0783 2499 4188 6098 7602 8752
0785 2586 4305 6202 7766 8792
0845 2592 4396 6220 7859 8840
0896 2733 4843 6250 7910 9191
0991 2756 4860 6338 7927 9237

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:19/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 168739
2nd Prize Rs.7000/- 29130
3rd Prize Rs.3500/-
04381 26486 31311 34786 51764
57705 70452 78410 82048 99311
4th Prize Rs.200/-
2552 4257 4678 7663 7734 7829 8407
8929 9476 9655
5th Prize Rs.100/-
0554 0741 0862 1427 3472 3482 6106
7322 8324 8735
6th Prize Rs.50/-
0016 2282 4194 5519 6567 7785 8559
0074 2342 4212 5523 6687 7835 9065
0134 2387 4319 5573 6738 7874 9355
0200 2413 4356 5589 6780 8015 9481
0313 2694 4402 5598 6893 8070 9507
0329 3190 4537 5688 6926 8122 9552
0713 3233 4617 5726 7204 8182 9621
1038 3377 4650 5812 7248 8255 9679
1122 3429 4838 5861 7287 8268 9828
1213 3616 4909 5906 7400 8371 9858
1563 3663 4968 5985 7502 8383
1770 3695 5088 6026 7503 8405
1942 3811 5252 6144 7597 8495
2116 3871 5276 6189 7650 8528
2183 4062 5419 6230 7730 8533

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 736347
2nd Prize Rs.7000/- 63273
3rd Prize Rs.3500/-
03419 14838 27405 38890 63336
64903 75410 85167 85367 91558
4th Prize Rs.200/-
0359 1690 2604 2838 4453 5917 6150
6675 9030 9653
5th Prize Rs.100/-
0069 1647 1866 4762 5835 8504 8639
9286 9700 9968
6th Prize Rs.50/-
0024 1554 2780 4384 6072 7721 9358
0265 1570 2886 4507 6120 7728 9566
0300 1667 3043 4526 6307 7822 9684
0397 1687 3098 4707 6310 7923 9692
0425 1749 3124 4736 6339 7959 9784
0548 1972 3257 4869 6570 7983 9840
0551 2055 3273 4956 6600 8026 9881
0638 2191 3452 5062 6896 8255 9899
0888 2297 3598 5179 6904 8274 9921
0943 2315 3746 5470 7180 8380 9983
1100 2327 3992 5473 7264 8532
1125 2447 4152 5669 7283 8644
1247 2611 4171 5723 7621 8682
1288 2624 4172 5899 7638 8686
1381 2662 4251 6025 7714 9250

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:19/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 454142
2nd Prize Rs.7000/- 87519
3rd Prize Rs.3500/-
19244 21557 32669 65100 65678
76380 76512 87205 98339 98709
4th Prize Rs.200/-
0130 1453 2284 2307 3004 5723 7390
8539 8968 9617
5th Prize Rs.100/-
1808 4586 5065 5171 6176 6354 6667
8159 8376 9984
6th Prize Rs.50/-
0089 1195 2345 4306 6541 8055 9230
0113 1281 2348 4487 6544 8146 9232
0200 1357 2422 4525 6603 8326 9314
0247 1401 2428 4534 6816 8423 9349
0249 1428 2698 4632 6875 8449 9384
0301 1501 2713 4964 6923 8607 9531
0480 1520 2718 5204 7138 8684 9601
0513 1536 3252 5301 7281 8724 9736
0522 1581 3315 5407 7411 8879 9878
0716 1774 3581 5522 7653 8893 9979
0721 1836 3729 5927 7699 8902
0792 1907 3979 6065 7905 9029
0926 1922 4031 6137 7947 9043
0956 2123 4071 6313 8018 9163
1107 2260 4240 6485 8034 9165

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475407
2nd Prize Rs.7000/- 42960
3rd Prize Rs.3500/-
18570 29395 31411 42152 53491
64835 75689 86430 97112 97759
4th Prize Rs.200/-
0975 1039 3770 3943 4198 4603 4992
6147 6148 8333
5th Prize Rs.100/-
1085 3419 3677 5484 5835 6141 7004
7383 8832 9907
6th Prize Rs.50/-
0099 1805 3507 5188 7025 7870 9047
0141 1817 3560 5190 7068 7918 9094
0258 1821 3674 5273 7095 7922 9213
0295 1859 3758 5430 7105 8021 9219
0444 1950 3779 5657 7130 8028 9293
0587 2175 3857 5693 7214 8047 9427
0764 2326 3888 5923 7254 8071 9440
1130 2592 4280 5993 7265 8131 9610
1295 2739 4308 6138 7287 8232 9873
1541 2825 4377 6266 7373 8406 9903
1566 3111 4389 6426 7492 8667
1574 3145 4667 6624 7498 8916
1601 3213 4905 6627 7520 8954
1701 3269 4940 6675 7563 9023
1791 3399 5084 6768 7645 9040

# 'ధరణి' ధనికులకే

≫ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం, భారత దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, బిజెపికి ఓటు వేసినట్లేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి రాక ముందు దేశంలోని పేద ప్రజల అకౌంట్‌లో 15లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి ఏ ఒక్క పేద ప్రజల అకౌంట్లోకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని ప్రధాని మోడీ అధికారంలోకి రాగానే 250 రూపాయలున్న గ్యాస్ ధర నేడు 1250 రూపాయలకు పెంచారని, అంతేగాకుండా దేశంలో ప్రభుత్వ సెక్టార్లను ప్రైవేటీకరణ చేస్తూ కొమ్ము కాస్తున్నారని రాహుల్ గాంధీ మోడీపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిల్లుతుందని తెలిసినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక తరహా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదేవిధంగా ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసి ప్రజలను ఆదుకుంటామని రాహుల్ గాంధీ వివరించారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రతి నెల 25 వందల రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, కౌలు రైతులకు ఎకరానికి 15వేల పెట్టుబడి సాయం అందిస్తామని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకంతో ప్రతీ కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఉచిత కరెంట్ అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లులేని ప్రతి పేద వారికి ఇంటి స్థలం కింద ఐదు లక్షల రూపాయలు ఇస్తామని, ఉద్యమ కారులకు 250గజాల ఇంటి స్థలంతోపాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. యువ వికాసంతో ప్రతీ విద్యార్థికి ఐదు లక్షల రూపాయల విద్య భరోసా కార్డు అందజేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పది లక్షల బీమా పథకం వర్తింప చేస్తామని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణ పాఠం చెప్పి అధికారం చేపట్టకుండా ఆ పార్టీలను అంతం చేయాలని, ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యేగా చింతకుంట విజయ రమణా రావును ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

**ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసింది రాజీవ్ గాంధీ: రేవంత్ రెడ్డి**

ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని, 60 సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కొనియాడారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మండుటెండల్లో పాదయాత్ర చేసి దేశంలోని ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడవడానికి అంకిత భావంతో ప్రయాణం చేస్తూ ప్రపంచంలో దేశ ప్రగతిని పెంపొందించడం కోసం ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తున్నారని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. 60 సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ప్రాణాలు బలిదానం కావడంతో తల్లి సోనియమ్మ భర్తను పోగొట్టుకున్న అత్త ఇందిరను, రాజీవ్ గాంధీని పోగొట్టుకున్న బాధలు అర్థం చేసుకొని తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల స్వప్నం కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు నష్టం వాటిల్లుతుందని తెలిసినా కూడా సోనియా గాంధీ తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించారని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం అనంతరం సిఎం కెసిఆర్ ఎంతో మంది విద్యార్థులు ప్రాణాలు బలి దానం చేయడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సిఎం కెసిఆర్ రాష్ట్ర ఏర్పాటు అనంతరం నీళ్ల, నిధులు, నియమకాల పేరుతో అధికారంఒలకి వచ్చి రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగంతో సతమతమవుతుంటే సిఎం కెసిఆర్ టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు పదే పదే రద్దు చేస్తూ విద్యార్థులపై అబాండాలు మోపుతున్నారని, సిఎం కెసిఆర్‌పై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అంతేగాకుండా దేశంలో కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ త్యాగాల కుటుంబమని రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబానికి చరమ గీతం పాడాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

# సిఎం సీటుపై ఎందరి కన్ను?

≫ కూడా నన్ను గౌరవించే తీరు నేను ముఖ్యమంత్రి కావాలని వారి హృదయాల్లో ఉప్పొంగుతున్నది. నేనే ఏదీ ఆశించకుండానే అనేక పదవులు నిర్వహించినా, అదికూడా ఎప్పుడస్తదో హఠాత్తుగా ఏవిధంగా నాకు తెలియకుండనే అదే విధంగా నాకు తెలియకుండానే మీరంత వచ్చి తెలుపుతారని ఆశల పల్లకిలో జానారెడ్డి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును ఢీ కొట్టి సంపూర్ణ మెజార్టీ కాంగ్రెస్ తెచ్చుకోవడంలో ఎంతవరకు సఫలమౌతుందో కానీ చివరకు దివ్యాంగురాలుకు ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేయగానే తొలి ఉద్యోగ నియమక పత్రం కూడా అందిస్తామని రేవంత్‌రెడ్డి ఇటీవల గాంధీభవన్‌లో కలిసిన యువతికి హామి ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తామని బలంగా నమ్ముతున్న కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డితో పాటు సుమారు ఏడుగురు ఇప్పటికే ఆశలు పెంచుకున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి లీడరు భట్టివిక్రమార్క, మాజీ టిపిసిసిస అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొమటిరెడ్డి వెంకటరెడ్డిలు సిఎం కుర్చీపై ఆశలు పెంచుకుంటున్నారు. కొద్ది రోజల క్రితం అమెరికాకు వెళ్లిన రేవంత్‌రెడ్డి గిరిజన మహిళ సీతక్కను కూడా సిఎంగా చూసుకున్న స్వాప్నికుడైనారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బయటకి సీతక్క వంటి గిరిజన మహిళలను ప్రతిపాదించినా ఆయనకే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందని ఆయన అనుయాయులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో జవజీవాలు అందిచిన వ్యక్తి రేవంతరెడ్డి అని ఆయన అనుచరులు గట్టిగా నమ్ముతున్నారు. ఆయన కూడా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానకి సర్కార్‌ను ఎండగట్టేందుకు అనేక నిరసనలు చేశానని , అదేవిధంగా ప్రభుత్వం కూడా నిర్వహించనన్ని సభలు సమావేశాలు నిర్వహించానని ఈ కృషిని అదిష్ఠానం గుర్తించి తన పేరునే ప్రతిపాదిస్తుందని ఆయన విశ్వసిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన సామాజికవర్గంకు చెందిన ఆయనకు సిఎం పదవి ఇవ్వడానికి రాహుల్,ప్రియాంక కూడా సుముఖంగా వుంటారని ఆయన అనుకుంటున్నారు. సిఎల్‌పి నేత మల్లుభట్టి విక్రమార్క కూడా ఆశలు పెంచుకుంటున్నారు. వివాదరహితుడు, విద్యావంతుడు, సౌమ్యుడు, దళిత సామాజికవర్గం నుంచి వచ్చాడు. తొలి నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేయడం వల్ల తనను రాష్ట్ర కాంగ్రెస్‌లో కానీ జాతీయ కాంగ్రెస్‌లో కానీ ఎవరు కూడా వ్యతిరేకించేవారు వుండరని ఆయన అనుకుంటున్నారు. ప్రధానంగా ఈ ముగ్గురితో పాటు టిపిసిసి మాజీ అధ్యక్షుడు నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కూడా సోనియాగాంధీ ఆశిస్సులు వుంటాయని ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌తో తనకు ఉన్న దీర్ఘకాలిక అనుబంధం సోనియాగాంధీ వివిధ సందర్భాలలో ఇచ్చిన భరోసా ఈ సమయంలో సిఎం కుర్చీ వరకు చేర్చుతుందేమో అనే భావనలో ఆయన ఉన్నారు. కేంద్ర ఎన్నిక సంఘంలో ఉత్తమ్‌కు అవకాశాలు కల్పించిన తీరు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆశకు బలం చేకూర్చుతున్నది. కాంగ్రెస్ పార్టీ మాకు పెద్ద అవకాశాలు కల్పించాలని భావించేవారు మరో ముగ్గురు వున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి పైకి సిఎం కుర్చీపై ఆశలు వ్యక్తం చేయకపోయినా వారి అనుచరగణం చర్చల్లో సిఎంకు కుర్చీకి మా నాయకుడు తగినవాడే అనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమేరకు బిఆర్ఎస్ ఓటు బ్యాంకును కొల్లగొట్టి అధికార పీఠంకు చేరువవుతుందో కాలమే నిర్ణయిస్తుంది.

# లక్ష కోట్ల అవినీతి ఎలా?

≫ అంటే, నాకు టికెట్ రాకపోయే అనే బాధ తప్ప వేరేది మాత్రం ఏం లేదు సర్ అని చెప్పిండు అని కెటిఆర్ వెల్లడించారు. ఈ మాట ఎందుకు చెప్తున్నాను అంటే... రాజకీయాలు,ఎన్నికలు వస్తయ్ పోతయ్... కానీ శతాబ్దానికి ఒకడు వస్తడు కెసిఆర్ లాంటి నాయకుడు. అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు. మంచి చేసే ప్రభుత్వాన్ని పోగొట్టుకుంటే... జేబులో ఉన్న కడక్ వంద రూపాయాల నోటును పారేసి,రోడ్డు మీదున్న చిల్లర ఏరుకునే బుద్ధి తక్కువ పని అయితది. జేబుల ఉన్న కడక్ నోటును ఎవడైనా పారేసుకుంటారా? కానీ కింద చిల్లర ఉందని ఏరుకుంటే ఏమైతది. ఇది, అది పోతది... ఎటు కాకుండా నాశనమైతది అని కెటిఆర్ అన్నారు.

కేసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని రాహుల్ మాట్లాడటం సరికాదని కెటిఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ.80వేల కోట్లతో నిర్మించారు. రూ.80వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎట్ల జరుగుతది అని ప్రశ్నించారు. కొంచెం బుర్రతో ఆలోచించి మాట్లాడాలని సూచించారు. రాహుల్‌గాంధీతో వచ్చిన బాధ ఏంటంటే... ఆయన లీడర్ కాదు.రీడర్, ఏం రాసిస్తే అది చదువుతాడు పాపం. ఆయనకే తెల్వదు... తెల్లకాగితం, తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడు అని రాహుల్‌పై కెటిఆర్ మండిపడ్డారు. జవహర్‌లాల్ నెహ్రూ బిడ్డ ఇందిరాగాంధీ కొడుకు రాజీవ్‌గాంధీ భార్య సోనియా గాంధీ కొడుకు రాహుల్‌గాంధీ వచ్చి... తెలంగాణలో కుటుంబ పాలన గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని కెటిఆర్ ధ్వజమెత్తారు. కెసిఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్న రాహుల్‌గాంధీ ఎవరు? అని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రియాంకగాంధీ,రాహుల్‌గాంధీ ఒకే వేదిక మీద నిలబడొచ్చు, సోనియాగాంధీ అదే వేదిక మీద ఉండొచ్చు. చనిపోయిన ఇందిరాగాంధీని,రాజీవ్‌గాంధీని,నెహ్రూని యాది చేసుకోవచ్చు. కానీ కెసిఆర్‌ది మాత్రం కుటుంబ పాలన అంటరు. ఇదెక్కడి నీతి నాకర్థం కాదు. గొంగడిలో కూర్చొని ఎవడన్న వెంట్రుకలు ఏరుతాడా? అని కెటిఆర్ ప్రశ్నించారు.

కెసిఆర్ అవినీతి పరుడు అని రాహుల్ అంటున్నడు... మరి రాహుల్ పక్కకు గజదొంగ రేవంత్ ఉన్నాడనే విషయాన్ని మరిచిపోవద్దని కెటిఆర్ సూచించారు. అంతకంటే పెద్ద గజదొంగ ఈ దేశంలో ఎవడైనా ఉన్నాడా? ఆయన ముందు దావూద్ ఇబ్రహీం,చార్లెస్ శోభరాజు కూడా చిన్నోళ్లు, ఆనాడు ఓటుకు నోటు, ఇప్పుడు సీటుకు రేటు, ఓటుకు నోటు... సీటుకు రేటు రేపు రాష్ట్రమంతా అమ్ముతడు,బిజెపికి కాంగ్రెస్ పార్టీని అమ్మిపారేస్తడు.

అలాంటి వ్యక్తిని పక్కన కూర్చోబెట్టుకుని ఇవాళ రాహుల్ అవినీతి గురించి మాట్లాడుతున్నాడు, పీసీసీ అధ్యక్షుడే పైసలు పంచుకుంటూ దొరికిపోయిన దగుల్బాజీ. రూ.50 కోట్లు మీ ఇన్‌చార్జికి లంచం ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకున్న దొంగ రేవంత్. ఇది వాస్తవమో కాదో తెలుసుకోవాలంటే మీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పక్కకు పిలిచి అడిగినా చెప్తడు. ఇక్కడ సీట్లు ఎక్కడ అమ్ముతున్నడు. ఎక్కడ విల్లాలు రాయించుకుంటున్నడు,ఎక్కడ ప్లాట్లు రాయించుకుంటున్నటు.

కొద్దిగా ఎంక్వైరీ చేయించుకో రాహుల్‌గాంధీ. ఓ పదిమంది కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకెళ్లి మాట్లాడి వాస్తవాలు తెలుసుకో. నీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను పిలిచి మాట్లాడు రేవంత్ బంగారం బయటపడ్తది. దొంగను పక్కన కూర్చోబెట్టుకుని మాట్లాడుతుంటే... గురివింద గింజ తన నలుపు ఎరుగదు అన్నట్లు ఉన్నది కథ అని కెటిఆర్ విమర్శించారు.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
షష్ఠి రా.11.25, మూల రా.8.41,
వ.రా.7.06-8.41, 2) తె.5.58 ల॥
దు.మ.12.15-1.02, చిత్త కార్తె
శుభసమయం లేదు ఉ.6.00-6.50
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుని లాభపడతారు.

**మిథునం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**కర్కాటకం :** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**సింహం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** నూతన వస్తు సేకరణ. కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**తుల :** సంతానంనాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకవ అవసరం.

**మీనం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు దుబ్బాకకు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

≫ ఈ మేరకు ఒకన ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబరు 20వ తేదిన దుబ్బాకలోని నారీశక్తి వందన కార్య క్రమంలో పాల్గొను న్నట్లు, రాత్రి 7గంటలకు హైదరాబాద్ అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలలో పాల్గొను న్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిలలు, ఆడపడుచులు వేలాది పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## బస్సుయాత్రకు చిన్న బ్రేక్!

≫ 9గంటలకు చొప్పదండి నియోజకవర్గం గంగాధర వద్ద సమావేశంలో పాల్గొని అదే నియోజకవర్గంలోని మల్యాల మండలం కొండగట్టు అంజన్నకు పూజలు చేస్తారు. 11గంటలకు జగిత్యాలలో కార్నర్ మీటింగ్ పాల్గొని మధ్యాహ్నం12గంటలకు వేములవాడ నియోజకవర్గం మేడిపల్లిలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1గంటకు కోరుట్లలో సమావేశమవుతారు. ఒంటిగంటన్నరకు ముక్కస్ కన్వెన్షన్‌లో భోజనంచేసి రెండున్నరగంటలకు ఆర్మూర్ పట్టణంలో జరిగే సభలో పాల్గొంటారు.

## ఛత్తీస్‌గఢ్‌కు స్టార్ క్యాంపెయినర్‌గా బండి సంజయ్

≫ ఆదిత్యనాథ్‌తో పాటు కీలక నేతలు పాల్గొంటున్నారు. ఈ స్టార్ క్యాంపెయినింగ్ ప్రచారంలో ఎంపి బండి సంజయ్ సైతం పాల్గొననున్నారు.

## కాంగ్రెస్, లెఫ్ట్ పొత్తులు దసరా తర్వాతే ఫైనల్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగా రాష్ట్రంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తులు దసరా పండుగ తరువాత ఫైనలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ నెల 18న కాంగ్రెస్ బస్సు యాత్ర ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ బస్సు యాత్ర 21 వరకు కొనసాగనుంది. 22న సద్దుల బతుకమ్మ పండుగ, 23న దసరా పండుగ నేపథ్యంలో పండుగ ముగిసిన తరువాత కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తు ఫైనల్ అయ్యే అవకాశం కనిపిస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ, సీపీఎంకు చెరో రెండు సీట్లు ఇవ్వాలని ఇప్పటికే ప్రాథమికంగా నిర్ణయించిన నేపథ్యంలో ఏ సీట్లు ఇవ్వాలనే దానిపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వలేదు. ఈ స్పష్టత దసరా పండుగ తరువాత ఇచ్చే అవకాశం ఉంటుందని పార్టీల వర్గాలు చెబుతున్నాయి.




డాక్టర్ సంజీవరెడ్డికి అవార్డును అందజేస్తున్న ఎఐసిసి కార్యదర్శి మన్సూర్‌అలీఖాన్

## ఐఎన్‌టియుసి అధ్యక్షుడు సంజీవరెడ్డికి రాజీవ్‌గాంధీ సద్భావన అవార్డు ప్రదానం

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎఐసిసి కార్యదర్శి మన్సూర్ అలీఖాన్ అన్నారు. రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి అధ్యక్షుడు జి.నిరంజన్ ఆధ్వర్యంలో గురువారం చార్మినార్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఐఎన్‌టియుసి అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డికి సద్భావన అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ కంప్యూటర్ రంగానికి ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును రాజీవ్ గాంధీ కల్పించారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంత్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లోను విఫలమైందని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ వల్లనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. సద్భావన అవార్డు గ్రహీత సంజీవ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చాలా గొప్ప వ్యక్తి అని దేశాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. సద్భావన అవార్డు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యురాలు మున్నీ, ఏఐసిసి పరిశీలకులు మీకాక్షి నటరాజన్, మాజీ ఎమ్మెల్యేలు కోదండ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు కమలాకర్, రాములునాయక్, శ్యామ్ మోహన్, సునీతా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రసేనారెడ్డికి గవర్నర్ పదవి ఎన్నికల కోడ్ ఉల్లంఘనే!

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ పౌరుడు మల్లు ఇంద్రసేనరెడ్డికి గవర్నర్ పదవి ఇవ్వడం ముమ్మాటికి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ఎన్నికల కమీషన్‌కి ఫిర్యాదు చేశారు. గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో గురువారం ఆయన ఫిర్యాదు ప్రతులను పత్రికలకు విడుదల చేస్తూ రాష్ట్రపతి భవన్ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి నూతన గవర్నర్‌ను నియించారని ఆయన ఆరోపించారు. ఇంద్రసేనారెడ్డి తెలంగాణలో ఓటరు కూడా ఆయనకు గవర్నర్ బాధ్యతలు ఇవ్వడం ఓటరును మభ్యపెట్టడం కిందకే వస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికల కమీషన్ వెంటనే స్పందించాలని కోరారు. ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు.




బషీర్‌బాగ్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్‌యుసిఐ కార్యకర్తలు

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ ఎస్‌యుసిఐ ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ, అమాయక ప్రజలపై ఇజ్రాయెల్ చేస్తున్న అమానుషదాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోషలిస్ట్ యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గురువారం బషీర్‌బాగ్‌లో ప్రదర్శన చేప ట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు సి.హెచ్. ప్రమీల మాట్లాడుతూ అమెరికా దన్నుతో ఇజ్రాయెల్ అనేక సంవత్సరాలుగా పాలస్తీనాపై దాడులు చేస్తూ దురాక్రమణకు పాల్పడుతున్నదని ఆరోపించారు. సోవియట్ రష్యా నాయకత్వంలోని సోషలిస్టు క్యాంప్ ఉన్నంతకాలం ప్రపంచంలో శాంతి ఉండేదని, ఎప్పుడైతే సోషలిస్ట్ క్యాంప్ పతనమైందో అప్పటి నుంచి యుద్ధాలు పెరిగాయని, ఆ క్రమంలో అమెరికా సహకారంతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులకు తెగబడుతుందని, అమాయక ప్రజలు నివసించే ప్రదేశాలు, అసుపత్రులపై దాడులకు పాల్పడుతున్నదని ఆమె ఆరోపించారు.

# తెలంగాణలో ఎన్నికల నియమావళి అమలయ్యేలా చూడాలి

● కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు న్యాయవాదుల వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** తెలంగాణలో ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులు విజ్ఞాపనలు అందజేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆస్తులు,కేసులను ఈసీ పరిశీలించి... అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళి అమలు చేసేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2018లో పోటీ చేసిన అభ్యర్థుల ఆదాయాలు ఐదేళ్లలో విపరీతంగా పెరిగాయని, వాటిని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అభ్యర్థుల గత అఫిడవిట్,తాజాగా సమర్పించే అఫిడవిట్లను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదేళ్లలో ఆదాయం అక్రమ పద్ధతిలో పెరిగిందా? అని ప్రశ్నించారు. సరైన మార్గంలోనా అనే విషయాన్ని ఎన్నికలకు ముందే పరిశీలించాలని కేంద్ర ఈసీని కోరారు. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించడం లేదని ఫిర్యాదు చేశారు. డబ్బు,మద్యం పంపిణీ చేయడం తెలంగాణలో బాగా పెరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రవాహాన్ని అరికట్టి ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉందన్నారు. ప్రస్తుత సమయంలో ఎన్నికల అధికారుల నిఘా చాలా కీలకమన్నారు. ఓట్ల కోసం ప్రకటనలు చేసే పత్రికలు,టీవీల్లోనే క్రిమినల్ కేసులపై కూడా ప్రకటనలు ఇవ్వాలని కోరారు. అభ్యర్థి ఆదాయ ధృవీకరణపై పూర్తి స్థాయి పరిశీలన చేయాలన్నారు. ఎలాంటి క్రమినల్ కేసులు లేని అభ్యర్థులను సరైన విధానంలో నిర్ధారించాలని చెప్పారు. ఎన్నికల్లో నేరస్తులు పోటీ చేయకుండా చూడాలని అభిప్రాయపడ్డారు. అభ్యర్థుల అఫిడవిట్‌ల పరిశీలన నిక్కచ్చిగా ఉండాలని పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా జరిగిన అన్ని అంశాలను ఈ సారి ఎన్నికల్లో అనుభవ పాఠాలుగా చూడాలని కోరారు. అభ్యర్థుల చట్టవిరుద్ధమైన చర్యలను తీవ్రంగా పరిగణించాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు సుప్రీంకోర్టు న్యాయవాది జగన్ తెలిపారు.

**ప్రగతిభవన్ సాక్షిగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన**

**బిఆర్‌ఎస్‌పై ఇసికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్**

ముఖ్యమంత్రి అధికారక భవనమైన ప్రగతి భవన్‌లో రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుపై ఎన్నికల సంఘం వివరణ కోరింది. కీలకమైన ఎన్నికల వేళ... కోడ్ అమల్లో ఉన్న సందర్భంలో... ప్రగతి భవన్‌ను పార్టీ పనుల కోసం వినియోగించకూడదు. అయితే... ఈ నిబంధనను ఉల్లంఘించినట్లుగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రగతి భవన్‌లో సీఎం కెసిఆర్ తన బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బి-ఫారాలు ఇస్తున్నారని... ఇది ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులో తెలిపింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను సైతం రాజకీయ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని వెల్లడించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంగం స్పందిస్తూ... ఏం చేస్తున్నారన్న విషయంపై వివరణ తీసుకోవాలని జిహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌ను ఆదేశించింది. ఈసీ ఆదేశాల మేరకు ప్రగతి భవన్‌లో రోజువారీ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్న ఓ ఉద్యోగికి నోటీసు పంపినట్లు సమాచారం.

# వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఆపండి

### వెలగలపాయ లోయ, పాపినేనిపల్లి లోయ ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు అడ్డుకోండి

### కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్‌కు తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు వెలగలపాయలోయ, పాపినేనిపల్లిలోయ ఎత్తిపోతల నిర్మాణాలు చేపట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంను నియంత్రించాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్‌కు తెలంగాణ నీటిపారుదల,ఆయకట్టు ప్రాధికార అభివృద్ధి సంస్థ ముఖ్య ఇంజనీరు(సాధారణ) సి.మురళీధర్ లేఖను రాసారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృష్ణాబెసిన్ పరిధి దాటి అక్రమంగా నీటిని తరలించకూడదని శ్రీశైలం నుంచి నీటి తరలింపు వెంటనే ఆపివేయాలని గతంలో కేంద్రజలశక్తి మంత్రిని కోరినప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు ఎత్తి పోతల పథకాలకు రూ.51.16 కేటాయించినారని ఆయన లేఖలో వివరించారు. కృష్ణాబెసిన్ అవసరాలు పూర్తైయిన తరువాతనే ఇతర బేసిన్‌లకు నీళ్ళు తరలించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రజలశక్తి మంత్రికి సూచించినా ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషన్‌కుమార్ ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలంలో వెలగాయపల్లి ఎత్తిపోతలు, పాపినేనిపల్లి లోయ ఎత్తిపోతలను చేపట్టాలని ప్రతిపాదించి అంచనావ్యయాలకు ఆమోదం తెలుపుతూ నిధులు కేటాయించడం నిబంధనలను ఉల్లఘించడమే అని తెలంగాణ ప్రభుత్వం ఇఎన్‌సి ఫిర్యాదులో పేర్కొంది. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే నల్లమలసాగర్ జలాశయం నుంచి వెలగలపాయ లోయ ఎత్తిపోతల పథకం చేపట్టాలని ప్రతిపాదన ఎపి ప్రభుత్వం చేసింది. వెలిగొండ తూర్పు ప్రధాన కాలువ 11వ కిలోమీటరు వద్ద పాపినేనిపల్లి లోయ ఎత్తిపోతల పథకం చేపట్టాడానికి 230.86 కోట్లతో 2012 లోనే సూత్రపాయంగా అనుమతులు ఇచ్చారు. 2013లో పాలన అనుమతులు ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల వల్ల ఉమ్మడిరంగారెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ నల్లగొండ జిల్లాలలోని కరువు పీడిత ప్రాంతాల జలహక్కులు కోల్పోయే అవకాశం వుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు నాగార్జున సాగర్ ఆయకట్టుకు ప్రమాదం పొంచి వుందని ఇది రెండు రాష్ట్రాలకు ఇబ్బందిగా మారుతుందని మురళి పేర్కొన్నారు. కెఆర్ఎంబి వెంటనే అనుమతి లేని ఆంధ్రప్రదేశ్ కొత్తగా ప్రతిపాదించిన ప్రాజెక్టులను నిలిపివేయాలని ఆయన కోరారు. శ్రీశైలంలోకి మట్టిని తరలించడం ఆపాలని అనుమతులు లేకుండా బేసిన్ వెలుపలకు కృష్ణా జలాలను తరలించడం తగదని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర అన్యాం జరుగుతోంది. కేంద్రజలశక్తి వెలిగొండపై తెలంగాణ ఫిర్యాదు చేస్తూనే ఉంది. కేంద్రజలశక్తిశాఖ ఆదేశిస్తూనే ఉంది కానీ ఏపి పనులు నిలపడంలేదు.

# కాంగ్రెస్ బస్సుయాత్ర తస్సుమనడం ఖాయం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ బస్సు యాత్ర తుస్సు మనడం ఖాయం అని మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ, చీకటి పాలనకు చిరునామ కర్ణాటక అన్నారు. గత పది సంవత్సరాలకాలంలో గిరిజన యూనివర్శిటీపై రాహుల్‌గాంధీ ఎందుకు నోరుమెదపలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఒక్కసారైనా ఎందుకు బిజెపిని నిలదీయలేదన్నారు. విభజనహామీలపై ఏనాడు ఎన్‌డిఏ ప్రశ్నించని రాహుల్‌కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. కర్నాటకలో ప్రజలకు ఇచ్చిన హామిలన్ని వంద రోజుల్లోనే బొందపెట్టిన పార్టీ మీది అన్నారు. మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం మాది అన్నారు. కర్ణాటకలో రైతులకు ఐదు గంటల కరెంటు కూడా ఇవ్వలేమని చేతులెత్తేసి చేతగాని దద్దమ్మలు అన్నారు. రైతులకు 24గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ, తెంలగాణలో సాగును సంబురంగా మార్చిన పాలన మాది అన్నారు. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణాలో నాటకాలకు తెలరతీస్తే నమ్మది ఎవరు అన్నారు. కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్, కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు నిత్యం వేధింపులు, ఇక్కడికి వచ్చి నీతి వాఖ్యలా అంటూ ప్రశ్నించారు. దశాబ్దాలుగా పోడుభూముల సమస్యను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టింది మీరు, ఏకంగా 4.50లక్షల ఎకరాల భూమిని పంచి అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేసిన ప్రభుత్వం మాది అన్నారు. శ్రీకాంతచారిని బలితీసుకున్న కాంగ్రెస్‌కు ఆ అమరుడి పేరు ఎత్తే హక్కు లేదన్నారు. తెలంగాణ ఏర్పాటులో పదేళ్ల జాప్యమే వందలాది మంది బలిదానాలకు కారణం అన్నారు. నిన్న అయినా నేడు అయినా రేపు అయినా తెలంగాణాకునెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అన్నారు. గాంధీభవన్‌ను గాడ్సేకు అప్పగించిన నాడే తెలంగాణ కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. ల్యాండ్ మాఫియాకు కేరాఫ్ మీ పీసిసి చీఫ్ అన్నారు. టికెట్ల కోసం కోట్ల సొమ్ముతో పాటు భూములు రాయించుకుంటున్న రాబందు రేవంతు అన్నారు. రిమోట్ పాలన గురించి మీరా మాట్లాడేది అన్నారు. రిమోట్ కంట్రోల్ పాలనకు కేరాఫ్ మి టెన్ జనపథ్ అన్నారు. మా ప్రభుత్వ రిమోట్ తెలంగాణ ప్రజల చేతిలో పదిలంగా ఉందన్నారు. మీ గాంధీభవన్ రిమోటే గాడ్సే చేతిలో మాడి మసైపోతుందన్నారు. మూడు రోజుల పర్యటన చేసినా, మూడు వందల రోజులు ముక్కునేలకు రాసినా, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మరని, వైఫల్యాల కాంగ్రెస్‌ను ఎప్పటికీ విశ్వసించరని కెటిఆర్ అన్నారు.

# విద్యావ్యవస్థ మారాలంటే కెసిఆర్‌ను గద్దె దించాలి

● టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యావ్యవస్థ బాగుపడాలంటే కెసిఆర్‌ను గద్దె దించాలని టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం విద్యార్థి, నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కెజి టు పిజి విద్యాసంస్థల జేఏసీ ఆధ్వర్యంలో 'పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 2014 నుంచి 2023వరకు విద్యావ్యవస్థ నిర్మాణమా .,? విధ్వంసమా ?' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు ఉన్నతవిద్యామండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు కతి వెంకటస్వామి, బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణతోపాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక విద్యావ్యవస్థలో మార్పులు జరుగుతాయని ఊహించామని కానీ అదిమాటలకే పరిమి తమైందన్నారు. మనకు కావాల్సిన విధంగా ప్రభుత్వ విద్యావిధానాలు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ఈరంగానికి గడ్డుకాలం తప్పదన్నారు. కాలేజీల్లో విజిలెన్స్ అధికారులను పంపించి వేధించడంతో చాలాకాలేజీలు ఇప్పటికే మూతపడ్డాయన్నారు. ఈకెసిఆర్ సర్కారు దిగిపోతే తప్పితే విద్యారంగం బాగుపడే అవకాశం లేదన్నారు. హయ్యర్ ఎడ్యూకేషన్ మాజీ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ తాను పనిచేస్తున్న రోజుల్లో విద్యాసంస్థలకు న్యాయం జరిగేలా ఛాయశక్తులా ప్రయత్నం చేశానన్నారు. సిఎం కెసిఆర్ విద్యావ్యవస్థపై ఎప్పుడూ పాజిటివ్‌గా స్పందించలేదని సిఎం స్థాయిలో ఉన్నవ్యక్తికి విద్యారంగంపై చులకన భావం ఉందన్నారు. విద్యారంగ సమస్యలను ఎప్పుడైనా ఆయన దృష్టికి తీసుకెళ్తే హెల్త్,ఎడ్యూకేషన్ తర్వాత చూద్దామని అనేవారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.




గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

# విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు బుద్ధి చెప్పాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** తెలంగాణ విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ తెలంగాణ రాష్రన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని సమాజానికి ఉపయోగపడాలన్నారు. అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) నిర్వహించిన రాష్ట్రస్థాయి శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. శిక్షణా తరగతుల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ పాల్గొన్నారు. ప్రపంచంలో జరిగిన చాలా పోరాటాల్లో విద్యార్థులు కీలకపాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా విద్యార్థులు ముందుబాగాన నిలిచారని గుర్తు చేశారు. విద్యార్థులే భావిసమాజ నిర్మాతలని, సమాజంలో జరుగుతున్న పరిణామలను నిశితంగా పరిశీలించాలన్నారు. విద్యార్థులు చదువుకుంటూనే రాజకీయాల్లో కీలకంగా వ్యవహారించాలని కూనంనేని సూచించారు. భగత్‌సింగ్ స్పూర్తితో విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని.. విద్యార్థులు రాజకీయంగా ఎదుగుతూ విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరించి, పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేసిన బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఈ ఎన్నికల్లో విద్యార్థి లోకం ఓడించాలన్నారు.

# మైనార్టీల కోసం 5వేల కోట్లతో ఉప ప్రణాళిక

### మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టీల ఆర్థికస్వావలంభన కోసం ఐదువేల కోట్లతో మైనార్టీ ఉపప్రణాళిక ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా వుందని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో గురువారం టిపిసిసి మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చిట్టచివరి సమావేశాన్ని నిర్వహించినారు. అహ్లే హదీస్, ఇతర మైనార్టీ గ్రూపులు మరో 150కి పైగా ముస్లిం సంఘాలు సంస్థలు డిక్లరేషన్‌లో వుండాల్సిన ప్రజావసరాలను సూచించారు. మతప్రాతిపదికన వివక్షను అరికట్టడానికి చట్టం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా వుందని తెలిపారు. బిఆర్‌ఎస్ ముస్లిం రిజర్వేషన్ 3శాతంకు తగ్గించిందని కాంగ్రెస్ 4శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుంది. మైనార్టీలకు ప్రత్యేకంగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు చేయడానికి డిక్లరేషన్ సూచనలు వచ్చాయని ఆయన తెలిపారు. మైనార్టీ కోసం ప్రైవేటు యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రతిపాదనలు టిపిసిసి రేవంత్‌రెడ్డికి అందజేస్తామని డిక్లరేషన్ రాహుల్‌గాంధీ విడుదల చేస్తారని ఆయన ప్రకటించారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు జాఫర్‌జవీన్, ఏఐసిసి మన్సూర్ అలీఖాన్, షేక్‌అబ్దుల్లా సోహెల్, బిఏజెకిల్ ఉజ్మాషకీర్ రహెద్‌ఖాన్, ఫహీం ఖురేషీ, ఎండి అజ్మతుల్లా, జాఫర్ జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐసెట్‌లో 27,075 మందికి సీట్ల కేటాయింపు

● సీటు పొందినవారు 30, 31 తేదిల్లో కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఐసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపును గురువారం చేశారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30, 31 తేదిల్లో కాలేజీల్లో చేరాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ ప్రకటనలో పేర్కొన్నారు. ఐసెట్ కౌన్సెలింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 23,994 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే సరికి 27,075 సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం 32,299 సీట్లకు గానూ 27,075 సీట్ల కేటాయింపు జరగగా.. మరో 5224 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఐసెట్-2023లో 61,092 మంది అర్హత సాధించగా వారిలో 35,631 మంది సర్టిఫికెట్లన వెరిఫికేషన్‌కు హాజరయ్యారని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారిలో స్పెషల్ ఫేజ్‌లో 6995 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో మొత్తం ఎంబీఏ, కోర్సులో 26,951 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 22,679 సీట్లు కేటాయించగా మరో 4272 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 5348 ఎంసీఏ సీట్లు ఉండగా వాటిలో 4396 సీట్లను కేటాయించారు. మరో 952 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 32,299 సీట్లలో 27,075 సీట్లను కేటాయించారు. మరో 5224 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 79 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయించారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 1032 సీట్లను కేటాయించారు.

# డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సకల వసతులతో సిద్ధం చేయాలి

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఈవిఎంల, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఉప ఎన్నికల అధికారి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్‌మాన్‌లతో కలిసి నగరంలోని పలు నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూసన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి మొదటగా ఎల్‌బి స్టేడియంలోని ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన డిఆర్‌సిలను సందర్శించి ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన డిఆర్‌సి కేంద్రాన్ని ఏవీ కాలేజీలో ఏర్పాటుకు ప్రతిపాదించారు. నిజాం కాలేజీలో ఏర్పాటు చేసే చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల డిఆర్‌సిలను సందర్శించి ఏమైనా మరమత్తులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గోషామహల్ నియోజకవర్గానికి కోటి ఉమెన్స్ కాలేజీలో డిఆర్‌సి కేంద్రం, కమలానెహ్రూ పాలిటెక్నిల్ కాలేజీలో ఏర్పాటు చేసే చార్మినార్, సరోజినీ నాయకుడు వనితా మహావిద్యాలయంలో ఏర్పాటు చేసే యాకత్‌పురా నియోజకవర్గం డిఆర్‌ఎస్ కేంద్రాలను తనిఖీ చేశారు. జెఎన్‌టియు ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసే నాంపల్లి నియోజకవర్గ డిఆర్‌సి, ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజీ మాసాబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసి కార్వాన్ నియోజకవర్గం డిఆర్‌సి, సాంకేతిక విద్యాభవన్‌లో ఏర్పాటు చేసే బహదూర్‌పురా నియోజకవర్గం డిఆర్‌సి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎన్నికల అధికారుల, పోలీసు అధికారులు తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా ఈవిఎంలను భద్రపరిచే కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిఎంలను భద్రపరిచే భవనాలలో ఏవైనా మరమత్తులు ఉంటే త్వరగా పూర్తిచేసి డిఆర్‌సి కేంద్రాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలను 24గంటల పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు కమిషన్‌ను కోరారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD. Ph.: 09154079624, E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

**(1)** ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 ECHS Polyclinics, under the AOR of Station Head quarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 07 | Anantapur, Chittoor, Golconda, Guntur, Mahbubnagar,Secunderabad-II & Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Secunderabad-I, Golconda, Giddalur & Guntur |
| Medical Officer | MBBS | 75,000/- | 22 | Karimnagar, Anantapur, Chittoor, Eluru, Giddalur, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellorae, Secunderabad-I Secunderabad-II, RC Hyderabad, Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Anantapur, Eluru, Giddalur, Golconda, Guntur, Kadapa, Kurnool, Mahbubnagar, Vijayawada Secunderabad-I & Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 07 | Anantapur, Chittoor, Guntur, Eluru, Kadapa, Golconda & Mahbubnagar |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Khammam, Kurnool, Nellore, Secunderabad-1 ,Vijayawada, Kadapa & Secunderabad-II |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 12 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Karimnagar, Khammam, Kurnool, Mahbubnagar, Nellore, Secunderabad-1, Vijayawada, Golconda |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Giddalur, Kadapa, Karimnagar, Nellore, Golconda, Secunderabad-1 & Secunderabad-II, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Clerk & DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 07 & 03 | Chittoor, Golconda, Giddalur, Guntur, Secunderabad-I , Eluru Regional Centre, Hyderabad |
| IT Net Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application) | 28,100/- | 02 | Secunderabad-I & Regional Centre, Hyderabad |
| Female Attendant | Literate | 16,800/- | 03 | Anantapur, Kadapa & Chittoor |
| Chowkidar & Peon | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 05 & 01 | Chittoor, Eluru, Kurnool, Karimnagar & Nellore Golconda (Peon) |
| Driver | 8th Class / Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantapur, Chittoor, Kadapa, Khammam, Karimnagar, Mahbubnagar & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-II & Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**. For qualifications, work experience and age limits, kindly see www.echs.gov.in>Polices>SOPs> General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters/ECHS Polyclinic. For additional details, contact on Tele No. **09154079624** & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of testimonials in support of educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates,Discharge book & PPO) will be submitted to Station Headquarters ECHS Cell, c/o Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **04 Nov 2023 (1800hours)**. Any application received after **04 Nov 2023** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue**. Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/course, work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

వార్త

పేపా పెద్దదయినా చిన్న రంధ్రం ఉంటే అంతా వృధాయే.
-బేకర్ ఎడ్డి

# రైతుల చుట్టూ నేతల ప్రదక్షిణలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనే పాతకాలపు సామెత వాస్తవమని అంగీకరించక తప్పని పరిస్థితులు రానున్నాయేమోననిపిస్తున్నది. ఊహించని విధంగా భూముల ధరలు విపరీతంగా పెరగడం, ఇంతకాలం భూమిని, ఆ భూమిని నమ్ముకున్న రైతులను పట్టించుకోని రాజకీయ నేతలు ఒక్కసారిగా రైతులపై కరుణ, అభిమానంతో వరాల వర్షాలు కురిపిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సాధారణంగా ఆపదమొక్కులు మొక్కడం సహజమే. కానీ గత దశాబ్దకాలంగా రైతుల పట్ల అన్నోఇన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తూనే ఉన్నారు. అందులో కొన్నిపార్టీలు కొంత మేరకు చేస్తున్నా మరికొందరు నేతలు మాటలకే పరిమితమవుతున్నారు. అయితే ఈసారి ఐదురాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం మేనిఫెస్టోలో కానీ, ప్రసంగాల్లో కానీ రైతులకు, వ్యవసాయానికి అగ్రపీఠం వేస్తున్నారనే చెప్పొచ్చు. రైతులను, వ్యవసాయరంగాన్ని విస్మరించడం వారి సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల పశ్చాత్తాపపడి త్రికరణశుద్ధిగా వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు ఈ వాగ్దానాలు, పథకాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారో లేక ఓట్ల ఆశలోపడి రైతుల మనసులకు దగ్గరయ్యేందుకు ఈ విన్యాసాలు చేస్తున్నారేమోకానీ దాదాపు అన్ని పార్టీలు అడిగినవే కాదు అడగని వరాలు కూడా ప్రకటిస్తున్నారు. వ్యవసాయ ఆధారితమైన భారత్ లాంటి దేశంలో ఈ పరిణామం ఆహ్వానించదగినదే. కానీ ఇలాంటి పరిణామాలు భవిష్యత్‌లో చోటు చేసుకుంటాయని ఒక సినీకవి ఎంతోకాలం క్రితమే ఊహించారు. దాదాపు ఆరేడు దశాబ్దాల క్రితం ఆయన ఒక పాటరాస్తూ 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా... పాలిటిక్స్‌తో బతికేవారు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లే, ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపోవోయ్... అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కవి వ్యక్తం చేసిన ఆశాభావం ఇంతకాలం నిజమయ్యే రోజులు కనుచూపులో లేవని పెదవి విరిచిన వారే నేడు మారుతున్న పరిస్థితులు, పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు, ప్రకటిస్తున్న పథకాలతో రోజులు మారుతున్నట్లు కన్పిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు వ్యవసాయరంగాన్ని పట్టించుకోలేదని, ఏమీ చేయలేదని చెప్పడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగంపై దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మరోఅడుగు ముందుకువేసి రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి, కరెంట్ సమస్యలు చాలా వరకు తగ్గించగలిగారు. ఇవే పథకాలు ఇతరరాష్ట్రాల్లో ప్రవేశపెట్టకపోయినా ఏదోఒక రూపంలో రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినా వ్యవసాయరంగ పరిస్థితి ఏ మాత్రం మారకపోగా దిగజారిపోతున్నది.వేలకువేలు అప్పు తెచ్చి సాగుచేసిన పంటలు రకరకాల కారణాలతో అడుగంటిపోతుంటే రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈసారి దేశంలో సగానికిపైగా జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నాయని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడారైతులపై పగబట్టి, పంతంబూని వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కరవులకు, వరదలకు కొరత లేకుండాపోతున్నది. వ్యవసాయం తప్ప మరో జీవనాధారం లేక గ్రామాన్ని, పరిసరాలను వదిలిపెట్టిఎక్కడికి వెళ్లాలో తెలియకవారు పడుతున్న వేదన గుండెను పిండేస్తున్నది. మరొకపక్క దేశంలో ఎన్నో ప్రాంతాలు మంచి నీటి కాలుష్య కాటుకు గురైనవేనని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భూగర్భజలాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా భూగర్భజలాల భర్తీకి నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధమైన గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా యేటా 250ఘనపు మీటర్ల భూగర్భ జలాలు భారత్‌లో వినియోగిస్తున్నారు. దేశంలో 6వేల 572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో డెబ్బైశాతం పైగా బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఇదే పరిస్థితి మిగతా బ్లాకుల్లో కూడా విస్తరిస్తే పూర్తిగా భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత ఏడుదశాబ్దాల్లో 160రెట్లకుపైగా పెరిగి దాదాపు మూడున్నర కోట్లకు చేరుకున్నట్లు అనధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి.వీటివల్ల పేద రైతులకు కొంత లాభం చేకూర్చినా నీటిసంరక్షణ పద్ధతులు పాటించకుండా బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారి తీస్తున్నది.పంజాబ్‌లో 75శాతం,రాజస్థాన్‌లో 60 శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భ జలాలు వాడుకుంటున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు,మూడు దశాబ్దాల్లో జలవనరుల్లో 60 శాతంపైగా నీరు హరించుకుపోతుందని ప్రపంచ బ్యాంకు నివేదిక హెచ్చరించింది. భూగర్భజలాలు అంతకంతకు అడుగంటిపోవడం, గ్రామీణ జీవనంపై తీవ్రప్రభావం చూపుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇక వ్యవసాయాన్ని సంక్షోభంలో నెడుతున్న నాసిరకం, నకిలీ విత్తనాలు, మందులతోపాటు గిట్టుబాటుధర విషయంలో కూడా పాలకులు దృష్టి పెట్టాలి. దేశవ్యాప్తంగా ఇప్పుడు రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. మంచి రోజులు వస్తున్నాయనే విశ్వాసం ఏర్పడుతున్నది. విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. రైతుల్లో ఆ విశ్వాసం పెంపొందించేందుకు మాటలు, వాగ్దానాల్లో కాక చేతల్లో చూపాలి.

విషయాలను యథాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.



చార్లెస్ ఎడ్వర్డ్

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

# మానవ తప్పిదాల ఫలితమే పర్యావరణ కాలుష్యం

*దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయిం చారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి.*

డాక్టర్ రామ్ కిశోర్

నేడు ప్రపంచ దేశాల్లో జనాభా విస్తారంగా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం సహజ ప్రకృతి సౌందర్యంతో విలసిల్లే గ్రామాలను విడిచి పట్టణ ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఈ వలసల పెరుగుదల కారణంగా పట్టణాల్లో మురికివాడలు ఏర్పడుతున్నాయి. శుచి శుభ్రత లోపిస్తుంది. తాగునీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, గృహ నిర్మాణం, ప్రణాళికా బద్ధంగా ఉండదు. హానికర సూక్ష్మజీవులు, ఇతర బ్యాక్టీరియా క్రిములు వ్యాప్తితో పరిసర వాతావరణం దెబ్బతింటుంది. దీనికితోడు పరిశ్రమల వ్యర్థాలు, సర్జికల్ వేస్టు, ఎలక్ట్రానిక్ వస్తువుల వేస్టేజీ పెరుగుదల ప్రైవేట్, ప్రభుత్వ రవాణా వాహనాల వాయుకాలుష్యం, పంటల దిగుబడి పెంచడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. దీనితోపాటు ఇరుగుపొరుగు దేశాల మధ్య యుద్ధాలలో రసాయన ఆయుధాలు, జీవ సంబంధ ఆయుధాలు, క్లస్టర్ బాంబులు, సల్ఫర్ ఆయుధాలు, అణు ఆయుధాల పరిశోధనలు వాటి వినియోగం, విచక్షణారహితంగా ప్లాస్టిక్ వాడకం, ఖనిజ నిక్షేపాల కోసం గనుల తవ్వకం, ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నేల, భూగర్భం కూడా విషకాసారాలుగా తయారవుతున్నాయి. రోజురోజుకి నాగరిక నగర జీవితం నరకప్రాయం అవుతుంది. కాలుష్య నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా శాస్త్రవేత్తల హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అనేక సలహాలు కూడా ఇస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, పర్యావరణ బోర్డు అనేక సూచనలు చేస్తున్నాయి. అయినా మన ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెడుతున్నాయి. ఏ దేశానికి ఆ దేశమే పొంతన లేని ఆచరణ సాధ్యంకాని, కాలయాపన విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యలను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాల్లో, పట్టణాల్లో పర్యావరణం విషపూరితం అవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యేడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధాలు, ప్రస్తుతం ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతున్న బాంబుదాడులతో కూడా పర్యావరణం కలుషితం అవుతుంది. కోట్లాది మంది ప్రజలు కేన్సర్, శ్వాస కోశ వ్యాధులు లాంటి అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఏ మందులకూ లొంగని రకరకాల 'కరోనా' వంటి భయంకర వ్యాధులు అనేక పరివర్తనలు చెంది ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రభుత్వాలకు ప్రజారోగ్యంపై దీర్ఘకాలికమైన ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు ఉండవు. ఒకవేళ పాత నిబంధనలు, ప్రొటోకాల్స్ ఉన్నా వాటిని అమలు చేయరు. ప్రభుత్వాలు మారితే పాత నిర్ణయాలు, పథకాలు మారిపోతాయి. మంచి నిర్ణయాలను కూడా వక్రబుద్ధితో కొత్త ప్రభుత్వాలు అమలు చేయవు. దానితో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మాత్రమేకాదు సకల జీవకోటి మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుంది. పర్యావరణవేత్తలు, పరిశోధకుల హెచ్చరికలకు విలువలేకుండాపోతుంది. అన్నింటి కంటే ముఖ్యంగా మానవుడు తన స్వార్థం కోసం అనవసర వస్తు వ్యామోహం కోసం, భౌతిక విషయ వాంఛల కోసం గొంతెమ్మ కోర్కెల కోసం ప్రకృతి విధ్వం సానికి పూనుకుంటున్నాడు. దానితో



సకలప్రాణుల హితాన్ని కోరే తల్లిలాంటి ప్రకృతి ఈ నవనాగరిక ముసుగులో కొనసాగే అతితెలివి మనుష్యజాతిపై అంతకు రెట్టింపు స్థాయిలో తిరగబడుతుంది. క్లౌడ్ బ్రస్టులు, ఉప్పెనలు, ప్రళయాలు, అకాల వర్షాలు, కరవుకాటకాలకు కారణం మానవ తప్పిదాలే కానీ మరొకటి కారణం కాదు. ఈ సమస్య ఒక్క భారతదేశానికే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉంది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవిస్తున్నారు. భూ తాపాన్ని పెంచే ఉద్గారాలను 12 నుంచి 20శాతం తగ్గించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. ప్రాణవాయువు అందించే వర్షాలకు కారణమయ్యే అడవుల నరికివేతతో అడవుల విస్తీర్ణం నానాటికీ గణనీయంగా, వేగంగా తగ్గిపోతుంది. ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అటవీ విస్తీర్ణం దాదాపు 590 కోట్ల హెక్టార్లు దానిలో యేటా 1015 కోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతో పాటు రకరకాల కారణాలతో అంతరించిపోతుంది. మన దేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశ భూభాగంలో 33శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో 60 శాతం మైదాన భూముల్లో 20 శాతం ఖచ్చితంగా అడవులు ఉండాలి అని అటవీశాఖ నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్యరాష్ట్రాలు, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, అండ మాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు నిబంధనల మేరకు అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.61 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే అటవీ భూమి ఉంది. కేరళలో మొత్తంలో 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33 శాతం మిగతా రాష్ట్రాలకన్నా ఆయా రాష్ట్రాలు కాస్త ముందంజలో ఉన్నాయి. మొత్తంమీద దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతుంది. దీంతో ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగి అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వాతావరణంలో అతి ప్రమాదకరమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకునే ముందు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. 2015లో ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రపంచ రాజ్యాలు పారిశ్రామికీకరణకు ముందు కంటే రెండు డిగ్రీల సెంటి గ్రేడ్ ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా ప్రపంచ దేశాలు పట్టుదలతో కృషి చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి. ●

# దేశ ప్రగతి పథంలో విద్యుత్ రంగం కీలకం



మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఒకసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. విద్యుత్ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్లు విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతో పాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్‌హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయరంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీ నాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రతీ రోజూ పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాముకాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికీ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలిడేలు విధించేవారు. హైదరాబాద్ నగరంలో రోజూ రెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డవి. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు నిత్యం ధర్నాలు చేసేవారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే వాతావరణం ఉండేది. వ్యవసాయానికి రెండు, మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లో వోల్టేజి సమస్యల వల్ల నిత్యం



మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజన చట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి స్వీకరించారు. లోటు విద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. నత్తనడక నడుస్తున్న భూపాలపల్లి, జూరాల, పులిచింతల, జైపూర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాలను పరుగులు పెట్టించారు. అతవేగంగా పూర్తయి ఉత్పత్తి ప్రారంభించే వరకు వెంటపడ్డారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి, ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిజిసిఎల్ ద్వారా కొత్తలైన్ నిర్మాణం చేయించారు. కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ సాగుకు తగినంత నీరు, బోరు లేదా బావుల ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ నిరంతర కరెంటుకోతల వల్ల వ్యవసాయాన్ని సాగు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సమస్య విద్యుత్ కనుక ప్రభుత్వం వ్యవసాయానికి 2018జనవరి 1నుంచి రైతులకు 24గంటలు కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయ పంపుసెట్లను 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమై, ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కొత్తచరిత్రను లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16రాష్ట్రాల్లో సగానికి పైగా బిజెపి పాలిత రాష్ట్రాలే. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్మిసన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్య లేదు.సరైన ప్రణాళిక,బొగ్గువనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగా మాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌నుఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలు డిమాండ్‌ను తీర్చడానికి గ్రిడ్ నుండి భారీగా విద్యుత్‌ను డ్రా చేస్తున్నాయి. థర్మల్ పవర్ ప్లాంట్లకు తగినంత బొగ్గు లభ్యత కోసం కేంద్రాన్ని అభ్యర్థించాయి. ఒక దేశం, ఒక రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదని చెప్పడానికి నిర్దేశించిన ప్రమాణాల్లో విద్యుత్ రంగం అత్యంత కీలకమైనది. అలాంటి రంగంలో దేశానికే స్ఫూర్తిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. ●

# పోషకాహార లోపంతో సంక్రమిస్తున్న వ్యాధులు!



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బల వర్ధకమైన ఆహారం తీసుకోకపోవడం తో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వంకూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నా యి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకులు పెలుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవుతున్నారు. ఎక్కువగా వృద్ధు లకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో అస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతియేటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ అస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటులోకి రావడంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహా రం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమి తం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50-60 యేళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 యేళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడంద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 యేళ్ల పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు.విటమిన్ డి లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతుస్రావం తొందరగా ఆగిపోవడం, జన్యుపరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల



వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలకపోవడం, జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి' కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలకపోవడం, ఎసిలోనే ఎక్కువ సేపు గడపడం వల్ల కూడా అస్టియో పొరోసిస్ వస్తుంది. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించుకోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కిమోథెరపీ చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేకపోవడం,రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్న చిన్న దెబ్బలకే విరిగిపోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగిపోతుంటాయి. బోలు ఎముకల వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం,శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషికదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియంఉండే ఆహార పదార్థాలతోపాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడకబెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చికారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసుకోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడకబెట్టిన పాలకూర,స్వీట్ పొటాటో తరచూతీసుకోవాలి. ఖర్జూరం,కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూతీసుకోవాలి. బాదంపప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు,తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధాన జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తపడాలి.వ్యాధికి గురికాకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. యువతీయువకులు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి.వ్యాధిగ్రస్తులు దృఢమైన ఎముకల కోసం పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. తృణధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడానికి నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఇంజక్షన్లతోపాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా ఎముకల పరీక్ష చేయించుకోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్‌లో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలి.వ్యాధిపై నిర్లక్ష్యంవద్దు. ●

# ప్రజావాక్కు



## అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలనుసాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని, ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనంచేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నేనుండనని,దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని ఉద్యమ సమయంలో ఇలామాట్లాడిన కెసిఆర్ తన మాటలను మరచిపోయారు. సోనియాకి కోటి దండాలు కాదు కనీసం ఒక్క దండమైనా పెట్టలేదు. రాష్ట్రం తన చేతుల్లోకి వచ్చాక ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ మొహం అయినా చూడలేదు. ఆ పేరు కూడా ఎప్పుడూ ఉచరించలేదు. కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. కానీ తన కుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. మునుగోడులో బిఆర్ఎస్ గెలుపుకి సహకరించిన కమ్యూనిస్టులకి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఇక ముందు వారితో కలిసి పనిచేస్తానని అన్ని ఎన్నికల్లోనూ సీట్లు ఇస్తామని చెప్పి స్నేహహస్తాన్ని అందించారు. అయితే ఆ తరువాత ఆయన ఇవేమీ చేయలేదు. అందించిన హస్తాన్ని కూడా వెనక్కి పెట్టేసుకున్నారు. ఇలా ఎన్నోసార్లు మాట తప్పారు.

-మిథునం, హైదరాబాద్

## విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

తెలంగాణ వస్తే చదువులు, కొలువులు వస్తాయని ఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశేమిగిలింది.ముఖ్యమంత్రి కలగా మొదలు పెట్టిన కెజినుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిదన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరో పక్క భవనాలుఉండి,విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి.

-అమృతరాజ్, హైదరాబాద్

## దళిత వికలాంగుల సంక్షేమం!

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రాజకీయపార్టీ వారి మేనిఫెస్టోలో దళిత వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. సంక్షేమపథకాలలో దళితులు, వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రారంభించాలి. ప్రతిరాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించే విధంగా, నిధులు, నియామకాలకు ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## అతిపెద్ద మహమ్మారి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గజగజలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకొకసారి అవకాశం ఉంటుంది.దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో60శాతం మంది మహిళలేఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు.ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు. ఆహారపు కొరతను తగ్గించడానికి హరిత విప్లవం కొంతవరకు దోహదపడింది. అయితే దిగుబడులు పెంచడానికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నేల కాలుష్యం పెరిగింది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

## అవార్డుల పండుగ

ఇటీవలే భారతదేశ రాజధాని ఢిల్లీ వేదికగా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ సినిమా రంగానికి సంబంధించిన పలు భాషలకు చెందిన అత్యంత ప్రతిభావంతమైన అతిరథ మహారథులకు, నటీనటులకు, దర్శకులకు,నిర్మాతలకు,సంగీతదర్శకులకు, రచయితలకు, నేపథ్య గాయకులకు, సినీ విమర్శకులకు జాతీయ అవార్డులు లభించడం అనేది నిజంగా ఒకగొప్ప పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నది అనడంలో ఎలాంటి సందేహం లేదు. విధంగా చెప్పాలంటే ప్రజలను చైతన్యం చేయడానికి ఉపయోగపడే ఒక వేదిక.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

## ఆధునిక టెక్నాలజీ అవసరం

తపాల శాఖ చాలా పోస్టాఫీసులను కంప్యూటీకరణ చేయాల్సిన అవసరం ఉంది. కంప్యూటీకరణ లేని కారణంగా ప్రజలు కొన్ని సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో పోస్టాఫీసుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది. పోస్టల్ సేవలు వినియోగించుకోలేని కారణంగా చాలామంది ప్రైవేట్ కొరియర్లను ఆశ్రయిస్తున్నారు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రేపు గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగం

- మానవ సహిత ప్రయోగానికి ముందు క్రూ ఎస్కేప్ పరీక్ష
- ప్రధాని నరేంద్రమోడీ సైతం ఈ ప్రయోగంపై ఆసక్తి
- ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 19 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం ఉదయం జరపనున్న టెస్ట్ వెహికల్ డి1 ప్రయోగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ చిన్న రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది కేవలం 16.9 కిలోమీటర్ల దూరం మాత్రమే ప్రయాణిస్తుంది. అయితే భవిష్యత్‌లో ఈ పరిశోధన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో అవసరమై ఉంది. గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను అంతరిక్షంలోకి చేర్చే ఘట్టంలో భాగంగా ఏదైనా అవాంతరం చోటుచేసుకుంటే క్షేమంగా వారు తప్పించుకోవడానికి ఈ క్రూ ఎస్కేప్ సిస్టంను ఉపయోగిస్తున్నారు. మనుషులు ప్రయాణించే క్రూ మాడ్యూల్ ఖాళీగా ఉంచి ఒక చిన్న రాకెట్ ద్వారా ఈ ప్రయోగం చేపడుతున్నారు. ఇది అంతరిక్షంలో తక్కువ దూరంలో చేరిన తర్వాత రాకెట్ నుంచి విచ్చుకొని పారాచూట్ల సహాయంతో సముద్రంలో ఒక చోట అత్యంత భద్రంగా దిగడం ఈ ప్రయోగం ప్రాధాన్యత. అనంతరం క్రూ మాడ్యూల్‌ను షిప్‌ల ద్వారా భూమికి తీసుకొస్తారు. ఇటువంటి ప్రయోగాలు గగన్‌యాన్‌కు ముందు ఇంకా అవసరమై ఉన్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆసక్తి ప్రధానమంత్రి గగన్‌యాన్ ప్రయోగాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగంపై కూడా అంతే ఆసక్తి కనబరుస్తున్నారు. చంద్రయాన్-3 ప్రయోగం ఇచ్చిన ఉత్సాహంతోనూ, ఆదిత్య ఎల్1 కూడా సూర్యుని వైపు లాగ్రాంజ్ పాయింట్‌కు దగ్గరవుతున్న సమయాన ప్రధానమంత్రి గగన్‌యాన్‌ను విజయవంతంగా ప్రయోగించడానికి శాస్త్రవేత్తలను ఉత్సాహ పరుస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇటీవల శాస్త్రవేత్తలు కేంద్ర ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాస్తవానికి 2025లో మాత్రమే అసలుసిసలైన గగన్‌యాన్ ప్రయోగం జరపనున్నారు. అప్పటికి మనుషులను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి ఇస్రో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది.

అంతకుముందు జరిగే వివిధ పరిశోధనలు, పరీక్షలను సక్రమంగా జరపడానికి కేంద్రప్రభుత్వం ఇస్రోకు అన్ని విధాలా సహాయం చేస్తోంది. ఈ కారణంగా శనివారం శ్రీహరికోట నుంచి జరిగే క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగం సైతం శాస్త్రవేత్తలు ఆశించిన మేరకు విజయవంతం కావాలని అందరూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

# ఇజ్రాయెల్ బాధలో ఉంది.. ఉగ్రవాదంపై పోరులో మేము ఆ దేశం వెంటే : రిషి సునాక్

**జెరూసలెం,అక్టోబర్ 19 :** ఇజ్రాయెల్- హమాస్ మధ్య పోరు సాగుతున్న సమయంలో ప్రపంచస్థాయి నేతలు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు.మేము ఉన్నామంటూ సంఘీభావం ప్రకటిస్తున్నారు.ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ ఇజ్రాయిల్ పర్యటన చేపట్టారు. గురువారం ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా టెల్ అవీవ్‌లో దిగిన ఆయన.. ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ కానున్నారు. హమాస్‌తో పోరు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్ ప్రజలకు సునాక్ మద్దతు ప్రకటించారు.మేము ఇజ్రాయెల్‌తో ఉన్నాం. ఈ దేశం బాధలో ఉంది. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతాన్ను అని ఆయన అన్నారు.సునాక్ పర్యటన ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇజ్రాయెల్ వచ్చారు. హమాస్ వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరుకు అమెరికా మద్దతుగా నిలుస్తుందనే విషయాన్ని చెప్పడానికి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. బైడెన్ పర్యటన ముగించుకొని వెళ్లిపోయిన తర్వాత హమాస్ రాకెట్ల వర్షం కురిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



## గాజాకు అమెరికా 100 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రాంతం ధ్వంసమైంది. వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. అనేక భవనాలు, ఇళ్లు నేలమట్టమై పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. వేల సంఖ్యలో గాయపడ్డారు. లక్షలాదిమంది ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. తినడానికి తిండి లేక, తాగడానికి మంచినీరు లేక, ఉండడానికి నివాసం లేక వారంతా రోడ్డునపడ్డారు. ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ క్షణంలో ఎటువైపు నుంచి ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయంతోనే సగం చచ్చిపోతున్నారు. కనీసం తమ ఆకలి, దాహం తీర్చే వారికోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే గాజా వాసులకు చేదోడువాదోడుగా నిలవడానికి అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. గాజకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయం చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉన్న బైడెన్ గాజా ప్రజలకు ఆహారం, నీరు, మందులు, ఆశ్రయం అవసరమని పేర్కొన్నారు. గాజా పౌరుల ప్రాణాలను రక్షించేందుకు మానవతా సహాయాన్ని అందించడానికి అంగీకరించాలని ఇజ్రాయెల్ మంత్రివర్గాన్ని కోరినట్లు కూడా ఆయన చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఎక్స్ (ట్విట్టర్)లో ఓ ట్వీట్ ద్వారా వెల్లడించారు. గాజా, వెస్ట్‌బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సాయం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మిలియన్‌పైగా ఉన్న పాలస్తీనియన్లకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సాయం బాధితుల వద్దకు చేరుకోవడానికి తమ వద్ద అవసరమైన యంత్రాంగాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. వాస్తవానికి గాజాలోకి ప్రవేశించాలంటే గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఉన్న రఫా సరిహద్దు (క్రాసింగ్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. అయితే పలు కారణాలతో ఈ సరిహద్దును ఈజిప్ట్ మూసేసింది. దీంతో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసితో బైడెన్ చర్చలు జరిపారు. చర్చల ఫలించి రఫా బార్డర్ క్రాసింగ్‌ను తెరిచేందుకు ఈజిప్ట్ అంగీకరించింది. దీంతో గాజాకు సాయం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ మేరకు వైట్‌హౌస్ నుంచి కూడా అధికారిక ప్రకటన విడుదలైంది. అలాగే హమాస్‌తో వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడంపై కూడా అమెరికా వైఖరిని బైడెన్ పునరుద్ఘాటించారు. 'ఇజ్రాయెల్‌పై దాడి చేయాలని ఆలోచిస్తున్న ఏ రాష్ట్రానికైనా లేదా మరే ఇతర శత్రువులకైనా నా సందేశం వారం క్రితం మాదిరిగానే ఉంది - వద్దు. చేయవద్దు. వద్దు' అని అన్నారు. అలాగే ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని యుఎస్‌లో 9/11 ట్విన్ టవర్ దాడులతో బైడెన్ పోల్చారు. ఈ దాడిని ఇజ్రాయెల్ 9/11గా వర్ణించదగ్గదని తాను భావిస్తున్నానని పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ బలైంది వాస్తవమే.. కానీ: బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు



హమాస్‌పై పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ టెల్ అవీవ్‌లో పర్యటించిన విషయం విదితమే. దీనిలో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దారుణంగా బలైందని (హమాస్ మిలిటెంట్ల దాడులను ఉద్దేశిస్తూ) అన్నారు. అయితే గాజా వాసుల బాధను పోగొట్టే మార్గాలను కూడా ఇజ్రాయెల్ అన్వేషించాలని సూచించారు. ఇజ్రాయెల్ పర్యటన ముగించి బైడెన్ వాషింగ్టన్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ,' ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బాధిత దేశం అనేది వాస్తవం. కానీ మరో విషయం ఏంటంటే, గాజా నుంచి ఎటూ వెళ్లలేని అమాయక పౌరుల బాధను తీర్చే అవకాశం గనుక వారికి ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఒకవేళ అలా చేయలేకపోతే, జరిగేదానికి వారిని బాధ్యుల్ని చేస్తారు. అది బహుశా అన్యాయమే అవుతుంది. ఇక్కడ నేను చెప్పేది ఒక్కటే. ఒకరి బాధను తగినగంచే అవకాశముంటే తగ్గించాలి. లేదంటే ప్రపంచం దృష్టిలో మనం విశ్వసనీయతను కోల్పోతాం. దీని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ సెగ అమెరికా కేపిటల్ భవనాన్ని తాకింది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ కొందరు ఆందోళనకారులు కేపిటల్ భవనాన్ని ముట్టడించారు. ఈ ఉద్రిక్తతలను ఆపేలా అమెరికా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆందోళనకారులను అడ్డుకున్నాయి. దాదాపు 300 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

# బిజెపితో పొత్తు వివాదం: రాష్ట్ర కమిటీని రద్దు చేసిన దేవెగౌడ

**బెంగళూరు, అక్టోబరు 19:** బీజేపీతో జేడీ(ఎస్)పొత్తుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పార్టీ కర్ణాటక శాఖ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీంపై పార్టీ అధినేత హెచ్‌డీ దేవగౌడ గురువారం చర్యలు చేపట్టారు. ఆయనను పార్టీ నుంచి తొలగించారు. అలాగే జేడీఎషన రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేశారు. తన కుమారుడు, మాజీ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని పార్టీ రాష్ట్ర శాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దేవగౌడ మీడియాతో మాట్లాడారు పార్టీ రాజానయంగం ప్రకారం ఇబ్రహీంను తొలగించినట్లు తెలిపారు. కొత్త అధ్యక్షుడిగా హెచ్‌డీ కుమారస్వామిని నియమించినట్లు చెప్పారు.



# పిఎంఓ నకిలీ 'అధికారి' కేసు.. రంగంలోకి సిబిఐ


**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రధానమంత్రి కార్యాలయంలో తానో ఉన్నతాధికారినని పేర్కొంటూ సెటిల్‌మెంట్ వ్యవహారానికి దిగిన మోసగాడు మయాంక్ తివారీ కేసులో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ తాజాగా తివారీకి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ కేసులో తివారీని ఇంకా అరెస్టు చేయలేదని తెలిపారు.' డాక్టర్ అగర్వాల్ అనే కంటి ఆసుపత్రితో ఇండోర్‌కు చెందిన ఓ ఆసుపత్రి గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే ఒప్పందం నిబంధనలను ఇండోర్ ఆసుపత్రి ఉల్లంఘించడంతో డాక్టర్ అగర్వాల్ ఆ అగ్రిమెంట్‌ను రదునద చేసుకున్నారు. ఇది కాస్తా ఇరు వర్గాల మధ్య విభేదాలకు దారితీసింది. విషయం హైకోర్టు వరకు వెళ్లడంతో డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రికి రూ.16.43కోట్లు చెల్లించాలని ఇండోర్ ఆసుపత్రిని కోర్టు ఆదేశించింది. ఈ వివాదం సమయంలో మయాంక్ తివారీ నుంచి అగర్వాల్ ఆసుపత్రి ప్రమోటర్ అయిన డాక్టర్ అగర్వాల్‌కు వరుస మొబైల్ సందేశాలు వచ్చాయి. ఆ సొమ్మును ఇక మర్చిపోయి పరిష్కారం కుదుర్చుకోవాలంటూ అందులో తివారీ బెదిరించాడు.

# డికె శివకుమార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

**బెంగళూరు, అక్టోబరు 19:** కర్ణాటక పిసిసి చీఫ్, ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌కు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదు అయిన అక్రమ ఆస్తుల కేసు కొట్టేయాలని ఆయన వేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. అంతేకాకుండా సిబిఐ విచారణ నిలుపుదల పేరిట గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్ని ఎత్తేస్తూ మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలని కోర్టు దర్యాప్తు సంస్థను ఆదేశించింది. ఆదాయానికి మించిన ఆస్తుల్ని కలిగి ఉన్నారంటూ డికె శివకుమార్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కేసు నమోదుచేసింది.



# చైనాలో పుతిన్ ప్రసంగం.. సభనుంచి వెళ్లిపోయిన ఐరోపా నేతలు



**బీజింగ్, అక్టోబరు 19:** బీజింగ్‌లో జరిగిన సభలో పుతిన్ మాట్లాడుతుండగా .. కొందరు ఐరోపా నేతలు అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చైనా పర్యటనలో చేదు అనుభవం ఎదురైంది. బీజింగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఐరోపాకు చెందిన నేతలు,ప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియాకు కథనాలు వెల్లడింమచాయి. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ మూడో శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు పుతిన్ ఇటీవ చైనాలో పర్యటించిన విషం తెలిసిందే. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి పుతిన్‌తో సహా పలు దేశాల నేతలు 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ వేదికపై తొలుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మాట్లాడారు. అనంతరం పుతిన్ ప్రసంగించారు ఆ సమయంలో ఫ్రాన్స్ మాజీ ప్రధాని జీన్ పెర్రీ రఫరీన్ సహా కొందరు ఐరోపా నేతలు, ప్రతినిధులు సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

# అయోధ్య ఆలయంలో పూజారి దారుణ హత్య - గొంతుకోసి చంపిన దుండగులు

**లక్నో, అక్టోబర్ 19 :** అయోధ్యలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. రామ జన్మభూమిలో ఉన్న ప్రఖ్యాత గర్హి ఆయల పూజారిని గుర్తు తెలియని దుండగులు కోసి హత్య చేశారు. సీనియర్ పోలీసు సూపరింటెండ్ రాజ్ కరణ్ నయ్యర్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ గర్హి ఆలయంలో పూజారి రామ్ సహారే దాస్(44) పూజలు నిర్వహిస్తుంటారు. ఈన ఇద్దరు శిష్యులతో కలిసి ఆలయానికి పక్కనే ఉన్న గదిలోఆయన ఉంటున్నారు. రామ జన్మభూమి ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఉన్న ఓ గదిలో రామ్ సహారే విగత జీవిగా కనిపించారు. విషయం తెలుసుకున్న పోలీసుల అక్కడికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఆయనను గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు.

# సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్లకు పెరిగిన గిరాకీ

**ముంబై, అక్టోబరు 19:** దేశంలో సెకండ్ హ్యాండ్ ఫోన్లకు ఈ యేడాది గిరాకీ పుంజుకుందని నివేదిక తెలిపింది. అదే సమయంలో కొత్త స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు తగ్గినట్లు వెల్లడించింది. 'కౌంటర్ పాయింట్ రీసెర్చ్' ఏజెన్సీ నివేదిక ప్రకారం ఈ యేడాది సెకండ్ హ్యాండ్, రీఫర్బిష్డ్ ఫోన్లు (తిరిగి విక్రయానికి సిద్ధం చేసిన పాత ఫోన్లు) దాదాపు 3.5-4.5 కోట్లు అమ్ముడవుతాయని అంచనా. ఇది గతేడాదితో పోలిస్తే 15శాతం అధికం. అదేసమయంలో కొత్త స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు ఐదు శాతం తగ్గుతాయి. గత యేడాది 15.1 కోట్ల కొత్త ఫోన్లు అమ్ముడయ్యాయి. మరోవైపు ఏప్రిల్-జూన్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ల ఎగుమతులు మూడు శాతం తగ్గాయి. అయితే జనవరి-మార్చిలో నమోదైన 19శాతం క్షీణతతో పోలిస్తే మాత్రం మెరుగుపడినట్లే లెక్క మరోవైపు వినియోగ ఫోన్ల విక్రయాలకు గిరాకీ పుంజుకోవడానికి అవి అందుబాటు ధరలో లభ్యమవుతుండడం కాదని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ సహ-వ్యవస్థాపకుడు నీల్ షా వెల్లడించారు. వినియోగదారుల కొనుగోళ్ల తీరులో మార్పు రావడమే అందుకు కారణమన్నారు. కొంతమంది ఫీచర్ ఫోన్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌కు మారాలనుకోవడం, ఎంట్రీ లెవెల్ స్మార్ట్‌ఫోన్ వాడుతున్న వాళ్లు దాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలనుకోవడం ఈ విక్రయాలకు దోహదం చేస్తున్నట్లు తెలిపారు. 5జి అందుబాటులోకి వచ్చిన తర్వాత చాలామంది కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. దీంతో కనీసం మూడేళ్లు వినియోగించిన సెకండ్‌హ్యాండ్, రీఫర్బిష్డ్ 4జి ఫోన్లకు మంచి గిరాకీ కనిపిస్తోందని రీసెర్చ్‌నివేదిక పేర్కొంది. తక్కువ ధరకు ప్రీమియం ఫీచర్లు వస్తుండడంతో ఎంట్రీ లెవెల్ ఫోన్లు వినియోగిస్తున్న వారంతా వాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపింది. భారత్‌లో దాదాపు 80 కోట్ల ఫోన్లు ఉన్నాయి. వీటిలో 20 కోట్లు ఫీచర్ ఫోన్లేనని నివేదిక వెల్లడించింది.



# 44% తగ్గిన టెస్లా నికర లాభం

**వాషింగ్టన్, అక్టోబరు 19:** అమెరికాకు చెందిన ప్రముఖ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా నికర లాభం జులై-సెప్టెంబరు త్రైమాసికంలో గణనీయంగా తగ్గింది. విక్రయాలు పుంజుకుంటున్నప్పటికీ, ధరల్లో కోత కారణంగా లాభాల్లో క్షీణత నమోదైంది. విద్యుత్ కార్లతో పాటు సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలను తయారు చేస్తున్న టెస్లా నికర లాభం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో 44 శాతం తగ్గి 1.85 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఒక్కో షేరుపై ఆర్జన 95 సెంట్ల నుంచి 53 సెంట్లకు తగ్గింది. కంపెనీ మొత్తం ఆదాయం తొమ్మిది శాతం పెరిగి 23.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను అందుకోకపోవడం విశేషం. జులై-సెప్టెంబరు మధ్య 4,35,059 వాహనాలను విక్రయించినట్లు టెస్లా ఇటీవల వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే అమ్మకాల్లో 27శాతం వృద్ధి నమోదైంది. అయితే త్రైమాసిక ప్రాతిపదికన మాత్రం విక్రయాలు తగ్గాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ కార్ల తయారీ పుంజుకుంటున్న విషయం విదితమే. ప్రధాన వాహన తయారీ సంస్థలన్నీ ఎలక్ట్రిక్ వాహనాలనూ ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఆకర్షించడం కోసం టెస్లా ఇటీవల వివిధ మోడళ్ల ధరలను కుదించింది. దాదాపు 4,400 డాలర్ల నుంచి 20వేల డాలర్ల వరకు డిస్కౌంట్ ఇస్తోంది. ఎప్పటిలాగే జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో టెస్లా మోడల్ 3, మోడల్ వై కార్లు అత్యధికంగా అమ్ముడయ్యాయి. ధరలను తగ్గించిన తర్వాత వినియోగదారులు వీటి వైపు మరింత మొగ్గుచూపుతున్నారు. అయితే మోడల్ ఎస్, ఎక్స్‌పై భారీ ఎత్తున ధరలను తగ్గించినప్పటికీ, విక్రయాలు మాత్రం వార్షిక ప్రాతిపదికన 14శాతం తగ్గాయి. టెస్లా షేరు విలువ 4.78శాతం తగ్గి 242.68 డాలర్ల వద్ద ముగిసింది.




# వాణిజ్యం

## పెట్రోల్, డీజిల్ ధరలతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి!

**ఇస్లామాబాద్, అక్టోబరు 19:** పాకిస్థాన్‌లో ఆర్థిక సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. అధిక ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. భారీ నగదు కొరతను ఎదుర్కొంటున్న పాకిస్థాన్ రష్యాపై ఆశలు పెట్టుకుంది. ఇప్పటికే రాయితీపై ముడి చమురు సరఫరా చేసిన రష్యాను మరింత తగ్గించాలని కోరగా రష్యా తిరస్కరించింది. పాకిస్థాన్‌కు చెందిన ఒక నివేదిక ప్రకారం రష్యాను దీర్ఘకాల చమురు ఒప్పందాన్ని ఖరారుచేయాలని కోరింది. దీర్ఘకాలిక ప్రాతిపదికన తమకు బ్యారెల్ ముడి చమురు గరిష్టంగా 60 డాలర్లకే విక్రయించాలని అభ్యర్థించింది. ఇది



భారత్ విక్రయించిన దానికంటే దాదాపు 6.8 డాలర్లు తక్కువ. భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, గత జులైలో రష్యా చమురు సగటు ధర బ్యారెల్‌కు 68.09 డాలర్లు. ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు చమురు ధరలపై మరిన్ని తగ్గింపులను పొందాలని పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు చమురు ధరలపై మరిన్ని తగ్గింపులను పొందాలని పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఆ నివేదిక వెల్లడించింది. దీర్ఘకాలిక ప్రాతిపదికన ముడి చమురును దిగుమతి చేసుకునేందుకు, ఓడరేవులో వసూలు చేసే వాస్తవ ధర అయిన 'ఫ్రీ ఆన్ బోర్డ్' (ఎఫ్‌ఒబి) ఒక బ్యారెల్‌కు 60 డాలర్లు బెంచ్‌మార్క్‌గా నిర్ణయించాలని పాకిస్థాన్ కోరింది. అంటే పాకిస్థాన్‌కు ఎగుమతి చేసే చమురు సరుకు రవాణా ఖర్చును కూడా భరించాలని అభ్యర్థించింది. పాకిస్థాన్‌లో ఆగస్టులో ఆపద్ధర్మ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ధరలను రెండు సార్లు పెంచడం విశేషం. సెప్టెంబర్ ప్రారంభంలో అన్వర్ ఉల్ హక్ కకర్ నేతృత్వంలోని ప్రభుత్వం పెట్రోల్, హై-స్పీడ్ డీజిల్ ధరను లీటరుకు పాక్ రూపాయల్లో రూ.14.91, రూ.18.44 చొప్పున పెంచింది. ప్రస్తుతం అక్టోబరు 19న ఆ దేశంలో సూపర్ పెట్రోల్ ధర లీటరుకు రూ.283.38, హైస్పీడ్ డీజిల్ ధర లీటరుకు రూ.304.05గా ఉంది.

# కొత్త హంగులతో 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్'

**ముంబై, అక్టోబరు 19:** ముంబై విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో టాటా యాజమాన్యంలోని 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్' అనుబంధ సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ అండ్ ఎయిర్ ఏసియా ఇండియా కొత్త బోయింగ్ బి737-8 విమానాన్ని 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్'గా ఆవిష్కరించారు. బోయింగ్ 737 మునుపటి డిజైన్‌కు భిన్నంగా కొత్త లోగో, ఎయిర్‌క్రాఫ్ట్ లివరీ పొందుతుంది. ఈ రిఫ్రెష్ బ్రాండింగ్‌ను చైర్ పర్సన్ 'అలోకే సింగ్', సిఇఒ 'కాంప్‌బెల్ విల్సన్' ఆవిష్కరించారు. ఇది కేవలం డిజైన్ మాత్రమే కాదని తామెవరో, విజన్ ఏంటో ఈ మార్పులలో చెప్పదలచుకున్నట్లు సిఇఒ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎయిరిండియా సిఇఒ కాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ ఇకపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కొత్త తరానికి చెందిన ఎయిర్‌లైన్స్‌గా నిలుస్తుందన్నారు. రాబోయే 15 నెలల్లో కొత్త డిజైన్, లోగోలు ఉన్న 50 బోయింగ్ 737 విమానాలను సంస్థ అందుబాటులోకి తీసుకురానుందని వెల్లడించారు.




# డాబర్ సంస్థలపై కేసులు..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** డాబర్ కంపెనీ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీనికి సంబంధించిన మూడు అనుబంధ సంస్థలపై యూకే, కెనడాలో వేల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. కంపెనీ హెయిర్ రిలాక్సర్, హెయిర్ స్ట్రెయిట్నర్ ఉత్పత్తులు అండాశయ కేన్సర్, గర్భాశయ కేన్సర్‌కు కారణమవుతాయని వినియోగదారులు ఆరోపించారు. డాబర్ ఈ ఉత్పత్తులను వివిధ బ్రాండ్ పేర్లతో ఆయా దేశాల్లో విక్రయిస్తోంది. దీనిపై రెండు దేశాల్లో కలిపి ఏకంగా 5,400 కేసులు నమోదయ్యాయి. దీంతో కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటోంది. డాబర్ అనుబంధ సంస్థలైన నమస్తే లేబొరేటరీస్, డెర్మోవివా స్కిన్ ఎస్సెన్షియల్స్, డాబర్‌ఇంటర్నేషనల్ హెయిర్ ప్రొడక్ట్స్ కేన్సర్‌కు కారణమవుతున్నాయని కోర్టుల్లో కేసులుదాఖలయ్యాయి. దీనికి తోడు వారం ప్రారంభంలో డాబర్ ఇండియా రూ.321 కోట్లకు జిఎస్‌టి డిమాండ్ వడ్డీ, జరిమానా నోటీసును అందుకుంది. కేన్సర్ ఆరోపణలపై కంపెనీ స్పందించింది. ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అసంపూర్ణ పరిశోధనల ఆధారంగా అనుబంధ సంస్థలపై కేసులు నమోదయ్యాయని పేర్కొంది. ఆరోపణలను పూర్తిగా ఖండించింది. కంపెనీ కేసుల పరిష్కారానికి బార్ కౌన్సిల్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో డాబర్ స్టాక్స్ మార్కెట్లో నష్టపోయాయి. యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మాల్డిహైడ్, ఫార్మిల్డిహైడ్ కెమికల్ మిథిలిన్ గ్లైకాల్ కలిగిన హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులపై హోల్‌సేల్ నిషేధాన్ని ప్లాన్ చేస్తోంది. ఈ హెయిర్ స్ట్రెయిటనింగ్ ఉత్పత్తులు మనుషులకు ప్రమాదకరంగా ఉండే కేన్సర్ కారక రసాయనాలను సృష్టించే ప్రమాదం ఉండడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా మూడోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 247.78 పాయింట్లు క్షీణించి 65,629.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.40 పాయింట్లు నష్టపోయి 19,624.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.24 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, టిసిఎస్, ఐసిఐ సిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబరు త్రైమాసికంలో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ నికరలాభం 68.75శాతం పెరిగి రూ.1,280కోట్లుగా నమోదైంది. ఆదాయం రూ.13,892.69 కోట్ల నుంచి రూ.16,012.13 కోట్లకు చేరింది. షేరు ధర 2.86 శాతం పెరిగి రూ.8,154.65 వద్ద నిలిచింది. కెఐఒసిఎల్ డైరెక్టర్, సిఎఫ్‌ఒ మనోజ్ కుమార్ ఝూవర్ రాజీనామా చేశారు. కంపెనీ షేర్లు గురువారం 1.46 శాతం క్షీణించి రూ.428 వద్ద నిలిచింది.




# నోకియా ఉద్యోగులు 14వేల మంది ఔట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** టెక్ దిగ్గజం నోకియా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. వ్యయ నియంత్రణలో భాగంగా 14వేల మంది సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ తొలగింపులు దశలవారీగా ఉంటాయని వివరించింది. నోకియా అత్యంత కీలకంగా భావించే ఉత్తర అమెరికా మార్కెట్‌లో 5జి పరికరాలకు డిమాండ్ తగ్గింది. దీంతో మూడో త్రైమాసికంలో విక్రయాలు 20శాతం తగ్గుముఖం పట్టాయి. ఈ ఫలితాల అనంతరం కంపెనీ ఖర్చుల్ని తగ్గింగచుకోవాలని నిర్ణయించుకుంది. 2026 నాటికి 800 మిలియన్ యూరోల నుంచి 1.2 బిలియన్ యూరోల మేరకు ఖర్చుల్ని నియంత్రించుకొనేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ నిర్ణయంతో కంపెనీల ఉద్యోగుల సంఖ్య 86 వేల నుంచి 72వేలకు తగ్గనున్నట్లు పేర్కొంది. '2024లో 400 మిలియన్ల యూరోలు, 2025లో 300 మిలియన్ల యూరోల మేరకు ఖర్చును తగ్గించుకోవాలని చూస్తున్నాం. మూడో త్రైమాసికంలో అమ్మకాలు తగ్గినప్పటికీ, రానున్న త్రైమాసికంలో విక్రయాలు పెరగనున్నాయని భావిస్తున్నాం' అని కంపెనీ సిఇఒ పెక్కా లాండ్‌మార్క్ వెల్లడించారు.





స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న సిపి చౌహాన్

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం

### పది రోజుల్లో రూ. 13 కోట్లు జప్తు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళి ని పాటిస్తూ ఎలాంటి అక్రమాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ రాచకొండ కమీషనరేట్ పరిధిలో ప్రతి ఒక్కరూ విధులు నిర్వ హిస్తున్నామని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఎన్నికల బందో బస్తు గురించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి వచ్చినప్పటి నుండి గురువారం వరకు రూ. 13 కోట్లు విలువ చేసే నగదు, బంగారం, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా చైతన్యపురి పోలీస స్టేషన్‌పరిధిలో గురువారం ఉదయం పోలీసులు తనిఖీలు చేస్తుండగా రాజేష్ అనే వ్యక్తి తన వాహనంలో రూ. 97 లక్షల నగదుతో ప్రయాణి స్తుండగా దొరికిపోయారు. ఈ నగదుకు ఎలాంటి రశీదులు లేకపో వడంతో వాటిని సీజ్‌చేసి అతన్ని అరెస్ట్ చేశామని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అందరం అప్రమత్తంగా ఉన్నామని, రోజురోజుకు తనిఖీలు ముమ్మురం చేస్తామని సిపి పేర్కొన్నారు.

### ఎసిబికి చిక్కిన అవినీతి టౌన్‌ప్లానింగ్ తిమింగలాలు

### నిర్మాణ అనుమతికి రెండు లక్షల డిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మజీద్‌అలీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** టౌన్‌ప్లానింగ్ విభాగంలోని అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగం లో అధికారులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. వలవేసిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హయాత్‌నగర్ సర్కిల్ టిపిఎస్ ఉమా, చైన్‌మాన్ లక్ష్మణులను గురు వారం సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి మాజీద్‌అలీ తెలిపిన వివరాల ప్రకారం గుర్రంగూడాకు చెందిన సుధాకర్‌రెడ్డి బిఎన్‌రెడ్డిలో ఇల్లు నిర్మించనున్నాడు. ఇంటి నిర్మాణానికి సంబంధించి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా టిపిఎస్ ఉమా, చైన్‌మ్యాన్ లక్ష్మణులు రూ.2లక్షలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని బాధితుడు సుధాకర్‌రెడ్డి చెప్పగా ఇరువురు మధ్య రూ.1.50 లక్షకు అవగాహన కుదుర్చుకున్నారు. అనుమతికి తప్పని సరిగా డబ్బులు ఇవ్వాలని వేధించడంతో సుధాకర్‌రెడ్డి ఎబిసి అధికారులను ఆశ్రయించాడు. హాయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌కు రూ.1.50లక్షల నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన టిపిఎస్ ఉమ, చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌లను విచారిస్తున్నామని విచారణ అనంతరం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు ఎప్పుడో?

ఇంకా ఖరారుకాని విధివిధానాలు
అయోమయంలో ఆర్టీసి ఉద్యోగులు
ఎన్నికల కోడ్ ముగిశాకే
స్పష్టత వస్తుందంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పుడు అందుతాయి అనే విషయంపై ఉద్యోగులు అయోమయంలో ఉన్నారు. మిగతా ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందుకుంటామని ఆశించిన ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల షెడ్యూల్ రూపంలో తీవ్ర ప్రతిబంధకం కలిగింది. దీనికి సంబంధించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు గవర్నర్ తమిళిసై కొన్ని సందేహాలను నివృత్తి చేసుకుని సంతకం చేశారు. దీంతో ఆ బిల్లును చట్టరూపంగా అమలులోకి తీసుకొస్తూ గత నెల 15న గెజిట్ నోటిఫికేషన్‌ను న్యాయ శాఖ కార్యదర్శి జారీ చేశారు. దీంతో 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినట్లయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ప్రభుత్వం ఖజానా ద్వారా కార్మికులకు వేతనాలు ఇచ్చే ప్రక్రియను సైతం పూర్తి చేస్తుందని కార్మిక సంఘాల నేతలు భావించారు. అయితే, విలీన విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. ప్రభుత్వం కమిటీని వేసిన పక్షంలో ఆ కమిటీ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో ఏయే కేడర్‌లతో సమంగా ఉండాలి ? వారి పే స్కేల్ ఎలా ఉండాలి ? పదవీ విరమణ వయసు, పింఛన్ విధానం, ప్రస్తుతం ఆర్టీసీలో కొనసాగుతున్న బెనిఫిట్స్ ఉండాలా ? వద్దా ? వంటి అనేక అంశాలపై స్పష్టత ఇస్తూ ప్రభుత్వానికి సిఫారసులు అందించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపిన తరువాత కూడా విధి విధానాల అమలుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటులో చేసిన జాప్యం కారణంగా ఉపయోగాలు, అందడం లేదని కార్మిక సంఘాల నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ గత రెండు నెలలుగా ఆర్టీసీ కార్మికులు కార్పొరేషన్ నుంచే వేతనాలు తీసుకుంటున్నారు. ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పటి నుంచి చెల్లించాలో స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉన్నందున అప్పటి వరకు ఆర్టీసీ నుంచే యధావిధిగా జీతాలు చెల్లించాల్సి ఉంటుందని టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వు జారీ అయితే, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఎప్పుడు అందుతాయి అనే అంశంపై స్పష్టత వచ్చేదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఎంత చెల్లిస్తుందో, ప్రభుత్వం కూడా అంతే చెల్లిస్తుందనీ, విధివిధానాలు ఖరారు అయ్యాకే అసలు జీతాలపై స్పష్టత వస్తుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రసుతం రాష్ట్రంలో కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ పూర్తయితేనే మళ్లీ ఈ అంశానికి సంబంధించిన పనులు వేగవంతం అవుతాయని స్పష్టం చేశారు.

## తగ్గిన షిర్డీ యాత్ర ధర.. 25వ తేదీ నుంచి అందుబాటులోకి

### కొత్త ప్యాకేజీ ప్రకటించిన ద మ రైల్వే

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** పర్యాటక ప్రదేశాలకు కొత్త ప్యాకే జీలను ప్రకటించడం ద్వారా అదనపు ఆదాయంపై ద.మ.రైల్వే దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి షిర్డీతోపాటు శనిసింగనాపూర్‌కు కొత్త టూర్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ ఈనెల 25 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. సాయి సన్నిధి ఎక్స్ హైదరాబాద్ పేరుతో అందుబాటులో ఉండే ఈ టూర్ ప్యాకేజీ 2 రాత్రులు, 3 రోజులు ఉంటుంది. ప్రతీ బుధవారం ఈ ప్యాకేజీని అమలు చేస్తున్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం 6.50కి బయల్దేరి రాత్రంగా ప్రయాణం ఉంటుంది. రెండోరోజు నాగర్‌సోల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి షిర్డీకి వెళతారు. అక్కడ సాయినాథుని దర్శనం చేసుకున్న అనంతరం శనిసింగనాపూర్‌కు అక్కడి నుంచి నాగర్‌సోల్ రైల్వే స్టేషన్‌కు బయల్దేరుతారు. మూడోరోజు ఉదయం 8.50కి సికిందరాబాద్‌కు చేరుకోవడంతో టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. కాగా, హైదరాబాద్ షిర్డీ టూర్ ప్యాకేజీ ధరలు చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.13,100 ఉండగా, డబుల్ షేరింగ్‌కు రూ.8,020గా ఉంది. అలాగే, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.6,390గా నిర్ణయించారు. కంఫార్ట్ క్లాస్ కోచ్‌లో ఈ ధరలు ఉంటాయి. చిన్నారులకు వేర్వేరు ధరలు ఉన్నాయి. ఇక స్టాండర్డ్‌క్లాస్‌లో చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.11,410, డబుల్ షేరింగ్‌కు రూ.6,330గా నిర్ణయించారు. గత నెలలో ఈ టూర్ ప్యాకేజీ ధరలు ఎక్కువగా ఉండగా, తగ్గించిన ధరలను ఈనెల 25 నుంచి అమలు చేయనున్నట్లు ఐఆర్‌సిటిసి ప్రకటించింది.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా లెక్కకు మించిన నగదు ఖాతాల సమాచారమివ్వాలి

● బ్యాంకు మేనేజర్ల సమావేశంలో ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో అనుమానిత నగదు, లావాదేవీలు లెక్కలు మించిన నగదు అకౌంట్‌ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజువారీగా రిపోర్టు ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పన్వర్‌హాల్‌లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్‌లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్నిన ప్రతి రోజు ఉదయం 10గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. యుపిఐల ద్వారా ఎక్కువ అకౌంట్‌లకు నగదు ట్రాన్స్ ఫర్ అయ్యే అకౌంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. ఏటిఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు ఆయా బ్యాంకులు తప్పనిసరిగా జిపిఎస్‌ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నగదుకు సంబందించిన రిసిప్టులను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామన్నారు. అభ్యర్థుల తుది జాబితా నవంబరు 13వ తేది నుంచి 30వ తేది వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నెంబర్లను సంబంధింత బ్యాంకులను అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అభ్యర్థి, అభ్యర్థి సంబంధీకుల అకౌంట్‌ల నగదును లావాదేవీలను అందించాలన్నారు. పొలిటికల్ పార్టీలు ఒక లక్షకు మించి నగదు లావాదేవీలపై సమాచారం అందించాలన్నారు.

అన్ని బ్యాంకులు, అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్ అయిన అకౌంట్‌లు, రాజకీయ పార్టీల అకౌంట్‌లపై సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎలక్షన్ అదనపు కమిషనర్ శంకరయ్య, ఐటి అధికారులు మనీష, ఆర్‌బిఐ మనేజరు, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

### రూ.7,91,720 నగదు సీజ్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా గురువారం రూ.7,91,720 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు రూ.1,07,99,970 నగదును సీజ్ చేయగా, పోలీసు అథారిటీ ద్వారా రూ.11,58,40,600 సీజ్ చేయగా ఇప్పటి వరకు రూ.35,28,48,715 సీజ్ చేసినట్లు తెలిపారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం డీజీపీ కార్యాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో డీజీపీ అంజనీ కుమార్, అడిషనల్ డీజీ సౌమ్యా మిశ్రా, అభిలాష బిస్ట్, సంజయ్ కుమార్ జైన్, రమేశ్ రెడ్డి, ముఖ్య పాలనాధికారి నవాణీతతో సహా పలువురు పోలీస్ ఉన్నతాధి కారులు హాజర య్యారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో పోలీస్ మహిళా అధికారులతో సహా అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఒక చోట ఉంచి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ బతుకమ్మ వేడుకలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా అధికారులు బతుకమ్మపై రాసిన కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చిన మున్సిపల్ కార్మికురాలు నారాయణమ్మ తన పాటలతో ప్రత్యేక ఆకర్శణగా నిలిచారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో మహిళలను శక్తి స్వరూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనలో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులంతా కలసి పేర్చిన రంగురంగుల బతుకమ్మల ఎదుట పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.



## 65 టికెట్లు రూ.650 కోట్లకు విక్రయించారు!

### రేవంత్‌రెడ్డిపై ఇడికి కురువ విజయ్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 65 కాంగ్రెస్ టికెట్లు రూ.650కోట్లకు విక్రయించుకున్నారని గద్వాల కాంగ్రెస్ నాయకులు కురువ విజయ్‌కుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. టికెట్ల కేటాయింపులో మనీల్యాండరింగ్ జరిగిందని ఫిర్యాదులో విజయ్ పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో రాత్రికి రాత్రి బేరం కుదుర్చుకొని పార్టీ టికెట్లు కేటాయించారని ఆయన ఆరోపించారు. వెంటనే విచారణ జరుపాలని హైదరాబాద్‌లోని ఇడి జాయింట్ డైరెక్టర్‌కు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేశారు. గద్వాలకు చెందిన కురవ విజయ్‌కుమార్ బహుదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన ఖాలిమ్‌బాబాలతోపాటు కాంగ్రెస్ బహిష్కృత నేతలు కూడా రేవంత్‌పై ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## ఉద్యోగాల ఖాళీలు, భర్తీ అంశాల్ని పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల బిఆర్ఎస్‌తోపాటు వివిధ పార్టీలు ప్రకటించిన తమ మేనిఫెస్టోల్లో ఉద్యోగాల ఖాళీలు, భర్తీల ప్రస్తావన లేదని దీన్ని వెంటనే సరిచేసి ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ ఏ పార్టీలు నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ అంశం విస్మరిస్తుందో ఆ పార్టీని చిత్తుగా ఓడిస్తామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి భరోసా ఇవ్వాల్సి న బాధ్యత ప్రభుత్వాలు, పార్టీలకు ఉందన్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా భువనగిరి సాయిబాబాను నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

## దసరా, దీపావళి పర్వదినాలకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

### సికిందరాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలు కవర్

**హైదరాబాద్, అక్టోబటు 19, ప్రభాతవార్త :** దసరా, దీపావళి పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలను కవర్ చేస్తూ ఈ రైళ్లు నడవనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ సంత్రగాచి మధ్య ఈనెల 20న ఉదయం 8.40కి బయలుదేరి ఆ తరువాతి రోజు గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. ఇక 21న మధ్యాహ్నం సంత్రగాచి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.20కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి కాకినాడ వెళ్లే రైలు ఈనెల 21న 15.25 గంటలకు బయలుదేరి తరువాతి రోజు 7 30కు కాకినాడ చేరుకుంటుంది.

ఇక తిరుగు ప్రయాణంలో ఈనెల 22న 21.00 గంటలకు కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు 13.50కి నాదేడ్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నర్సాపూర్ మధ్య నడిచే రైలు సికింద్రాబాద్ నుంచి 22.05 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 7.10 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. విశాఖ కర్నూలు సిటీ మధ్య నడిచే రైలు విశాఖ నుంచి 17 35కు బయలుదేరి మరుసటి రోజు 13 25కు కర్నూలు చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 24, 31, నవంబర్ 7,14 తేదీల్లో ప్రయాణిస్తుంది.

కర్నూలు సిటీ విశాఖపట్నం మధ్య నడిచే రైలు కర్నూలు నుంచి 15.30కి బయలుదేరి మరుసరి రోజు 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 25తో పాటు నవంబర్ నెలలో 1,8,15 తేదీల్లో నడుస్తుంది.

## రైతుల ఆదాయం పెంపునకు కృతనిశ్చయంతో మోడీ సర్కారు

● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రబీ పంటకు కనీస మద్దతు ధర పెంపును బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ స్వాగతించారు. రైతులకు దీపావళి కానుకగా అభివర్ణించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గోధుమల ఎంఎస్‌పిని క్వింటాలుకు రూ.150 నుంచి రూ.2275కు పెంచడం ఇప్పటి వరకు అత్యధికంగా ఉందన్నారు. దీంతో పాటు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సు ఆధారంగా మోడి ప్రభుత్వం వరి, ఆవాలకు రూ.200, కుసుమ రూ.150, బార్లీ రూ.115, కంది రూ.105, కందులు రూ.105లు పెంచిందన్నారు. పండగ సీజన్‌కు క్వింటాల్‌కు రూ.425 పెరిగిందన్నారు. రైతుల ఇళ్లలో ఆనందం నింపేందుకు కృషి చేశారన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మోడి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆహార భద్రత పెంచేందుకు, దిగుములపై ఆధారపడకుండా ఆహార ధాన్యాల ఉత్పిత్తిని పెచేందుకు రైతులను ప్రోత్సాహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ఫలితంగానే గత ఎనిమిది సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 31శాతం పెరిగిందన్నారు. కేంద్ర ఉద్యోగుల, పెన్షనర్ల కరువు భత్యాన్ని నాలుగుశాతం పెంచడాన్ని సైతం లక్ష్మణ్ స్వాగతించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయంతో దాదాపు కోటి పదిహేడు లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు లబ్ధిపొందుతున్నారన్నారు. పండగల సీజన్‌లో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లువిరిస్తుందన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాన్ని పాటిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి మోడీ ప్రభుత్వం శ్రేయోభిలాషి అన్నారు. రైల్వే ఉద్యోగులకు 78 రోజుల జీతంలో సమానంగా బోనస్ ఇవ్వాలని మోడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మోడికి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాచకొండ పరిధిలో 430 కిలోల గంజాయి పట్టివేత

అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా ముఠా సభ్యుల అరెస్టు
స్వాధీనం చేసుకున్న సరకు విలువ రూ. కోటి 11 లక్షలు



గంజాయిన పరిశీలిస్తున్న సిపి చౌహాన్

**హైదరాబాద్ (మన్సూరాబాద్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా చేసే ముఠా సభ్యులను మల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ పోలీసులతో పాటు కీసర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. కోటి 11 లక్షలు విలువ చేసే 430 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ విలేకరులకు వివరించారు. కర్ణాటక బీదర్ కు చెందిన మోహాన్ రాథోడ్, హైద్రాబాద్ నాచారం కు చెందిన పెద్ద బాబురావు, లాలాపేటకు చెందిన రమేష్, బీదర్‌కు చెందిన లీలా వత్, గోపాల్, సంతోష్‌లు ఒక ముఠా గా గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటారు. కాగా లీలావత్, గోపాల్, సంతోష్‌తోపాటు మోహనారాథోడ్‌లకు ఒడిస్సా ప్రాంతంలో గంజాయి ముఠాలతో మంచి పరిచడం ఉన్నాయి. ఈక్రమంలో వారు నగరానికి వివిద కొత్త పద్దతులను ఉపయోగించి గంజయిని చాలాసార్లు నగరంలోని ఓల్డ్ సిటికి సరఫరా చేశారు. ఇదే తరహాలో ఒడిస్సా ప్రాంతంలో అతి తక్కువ ధరలకు 430 కేజీల గంజాయిని కొనుగోలు చేసి వాటిని ఐరన్ పిల్లర్‌లలో అమర్చి తిరిగి అనుమానం రాకుండా వెల్డింగ్ చేసి ఒక అశోక్‌లేలాండ్ గూడ్స్ వాహనంలో అట్టి ఐరన్ పిల్లర్‌లను లోడ్ చేసి ఒడిస్సా నండి నగరానికి బయలుదేరారు. ఆవాహనంలో మోహాన్‌రాథోడ్‌తో పాటు పెద్ద బాబురావు, రమేష్‌లను ఉండగా, ఎవ్వరికి అనుమానం రాకుండా లీలవత్,గోపాల్, సంతోష్‌లను ఆ వాహానంకు ఎస్కార్ట్ వాహనంగా మరో కారులో వస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు గురువారం ఉదయం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో మల్కాజ్‌గిరి ఎస్ఓటీ తోపాటు కీసర పోలీసులు అశోక్‌లేలాండ్ గూడ్స్ వాహనాన్ని ఆపి ఐరన్‌పిల్లర్‌లను చెక్ చేయగా అందులో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా వేరే వాహనంలో ఉన్న మిగతా ముగ్గురు పరారయ్యారు. ఈ ఘటనలో మోహన్‌తో పాటు రమేష్, బాబురావులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు రూ. కోటి 11 లక్షలు విలువచేసే గంజాయితోపాటు ఒక గూడ్స్ వాహనం, 8 ఐరన్ పిల్లర్‌లు, ఇతర సామాగ్రిని స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

### మరో కేసులో..

ఆంధ్రా నుండి పుణే, ఇతర నగరాలకు గంజయిని స్మగ్లింగ్ చేసే ముఠాను హయత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ. 60 లక్షల విలువచేసే 200 కేజీల గంజాయితోపాటు ఒక లారీ ట్యాంకర్, పదివేల నగదును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. అట్టి వివరాలను రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ వెల్లడించారు. వైజాగ్ ప్రాంతానికి చెందిన నూకరాజు, తూర్పుగోదావరి జిల్లా తాడేపుడికి చెందిన లక్షణకుమార్, పోలవరానికి చెందిన శ్రీనుబాబులు కలసి రంపచోడవరం, నర్సీపట్నం ప్రాంతాల నుండి తరచుగా ఢీల్లీ కి గంజాయిని వివిద రకాలుగా సరఫరా చేస్తుంటారు. లక్షణకుమార్‌తోపాటు శ్రీను కలిసి ఈ నెల 18వ తేది బుధవారం పోలవరం నుండి గంజాయితో కూడిన లారీ ట్యాంకర్‌ను తీసుకుని బయలుదేరారు. ఈ క్రమంలో గురువారం పెద్దఅంబర్‌పేట్ అవుటర్ రింగ్ రోడ్ వద్దక రాగానే హాయత్‌నగర్ పోలీసులు అనుమానం వచ్చి లారీ ట్యాంకర్‌ను అపి తనిఖీలు చేయగా అందులో గంజాయిని గుర్తించి లక్షణకుమార్, శ్రీనులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 200 కేజీల గంజాయి, లారీ ట్యాంకర్, పదివేల నగదును స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ దిగజారుడు వ్యాఖ్యలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు, టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పనిచేస్తుందని చెప్పడం దారణం అన్నారు. ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన అంటున్నారంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్లే కదా అన్నారు. ఉద్యోగాలు ఇవ్వండని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పలకలేదు కానీ, ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బొంతున్నారన్నారు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించిన మీరే, పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదని మీరే అంటున్నారు. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నది మీరే అన్నారు. ఇన్ని డ్రామాలన్ని ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా అన్నారు. ఇన్ని రోజులు టిస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలు నిజం అన్నారు. మీరే పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నది వాస్తవం అన్నారు. ఏళ్ల తరబడి నిరుద్యోగ జీవితాలో చెలగామాటి, ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారన్నారు.



ఉప్పల్‌లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం సామాగ్రి కొనుగోలులో అక్రమాలు

అజారుద్దీన్‌సహా మరికొందరిపై నాలుగు ఎఫ్ఐఆర్‌లు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 19, ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం ఎన్నికలు జరుగనుండగా హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్‌తోపాటు మరికొందరిపై ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు నమోదు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గత 2019–2022 మధ్య అపెక్స్ కౌన్సిల్ ఉన్న సమయంలో క్రికెట్ స్టేడియంలో వివిధ క్రీడా సామాగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగిందని హెచ్‌సిఏ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సునీల్ కంటే బోస్ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రికెట్ స్టేడియంలో గత 2019 నుంచి 2022 వరకు అగ్నిమాపక, క్రికెట్ బంతుల కొనుగోలు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రి తదితర కొనుగోలు వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో హెచ్‌సిఏ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్‌తోపాటు, విజయానంద్, జాన్ మనోజ్, సురేందర్ తదితరులపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బంగ్లాను చిత్తుచేసిన భారత్

## 7 వికెట్ల తేడాతో ఘనవిజయం

### సిక్స్‌తో సెంచరీ, మ్యాచ్ ముగించిన విరాట్ కోహ్లీ

**పుణే, అక్టోబరు 19 :** ఆఫ్ఘానిస్థాన్, నెదర్లాండ్స్‌లు అగ్రశ్రేణి జట్లకు షాకులివ్వడంతో భారత్ -బంగ్లాదేశ్ మ్యాచ్‌లో కూడా అలాంటి ఫలితమే మైనా పునరావృతమవుతుందేమోనని భావించిన క్రికెట్ విశ్లేషకుల అంచనాలు తలకిందులయ్యాయి. సంచనాలను పక్కనపెడితే బంగ్లా పులులు రోహిత్ సేనకు కనీస పోటీని కూడా ఇవ్వలేకపోయారు. లక్ష్యఛేధనలో మొనగాడు విరాట్ కోహ్లీకి తోడు శుభ్మన్‌గిల్, రోహిత్‌శర్మ, కెఎల్ రాహుల్ వీరవిహారంతో 41.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 7వికెట్ల తేడాతో విజయంసాధించింది. విరాట్ (93బంతుల్లో 103 నాటౌట్, 6ఫోర్లు, 4సిక్సర్లు )మెరుపు సెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్ (55బంతుల్లో 53; 5ఫోర్లు, 2సిక్సరుల్ల ) రోహిత్ శర్మ (40బంతుల్లో 48, 7ఫోర్లు, 2సిక్సర్లు ), ఆఖర్లో కెఎల్ రాహుల్ (34బంతుల్లో 34నాటౌట్ ,3ఫోర్లు ,1సిక్సర్)తో రాణించడంతో భారత్ ఈజీ విక్టరీ కొట్టింది. 257 రన్‌ల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభ్‌మన్ గిల్‌లు తొలివికెట్‌కు 12.4ఓవర్లలో 88పరుగులు జోడించారు. ఈఇరువురూ కలిసి తొలి పవర్ ప్లేలోనే భారత్‌ను విజయం దిశగా నడిపించాడు. రోహిత్ తృటిలో అర్థ సెంచరీ కోల్పోయినా 52బంతుల్లో గిల్‌హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. వన్డే ప్రపంచకప్‌లో గిల్‌కు ఇదే తొలి అర్థ సెంచరీ కావడం విశేషం. రోహిత్ నిష్క్రమణ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీకూడా అదే దూకుడును కొనసాగించాడు. ఆడిన తొలి మూడుబంతుల్లోనే ఫోర్, సిక్స్ బాది తన ఉద్దేశాన్ని చాటాడు. అయితే అయ్యర్ నిష్క్రమించినా కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లీ విజయం దిశగా నిడిపించాడు. చివర్లో భారత్ విజయం కంటే కోహ్లీ సెంచరీ చేస్తాడా ?లేదా ? అన్న ఆందోళన భారత్ అభిమానులను వేధించింది. కెఎల్‌రాహుల్ మ్యాచ్‌ను ముగించేందుకు దాటిగా ఆడటంతో ఆందోళన మరింత ఎక్కువైంది. కానీ ఒక్కోపరుగు కూడబెడుతూ 90లోకి వచ్చిన కోహ్లీ ..నసుమ్ వేసిన 42ఓవర్ మూడోమంతికి సిక్సర్‌బాది సెంచరీ చేయడమేకాకుండా భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు ఇది నాలుగో విక్టరీ కాగా బంగ్లాదేశ్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో మూడో ఓటమి.

**టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్..**

తొలుత టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 257 పరుగులు చేసింది. షకిబుల్‌హసన్ గైర్హాజరీలో బంగ్లాదేశ్‌కు నజ్ముల్ హోసెన్‌శాంతో సారధిగా వ్యవహరించాడు. తొలి ఐదు ఓవర్లు ఓపెనర్లు తాంజిద్, లిటన్‌దాస్‌లు పరుగులు చేయడానికి తంటాలు పడ్డా ఆతర్వాత జూలు విదిల్చారు. 41బంతుల్లో అర్థసెంచరీ చేసుకున్న తాంజిద్..కుల్‌దీప్ వేసి 14.4వ ఓవర్లో ఎల్బీగా నిష్క్రమించాడు. దీంతో 93 పరుగులకు తొలివికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కెప్టెన్ శాంతో (8)ను జడెజా పెవిలియన్‌కు పంపగా క్రీజ్‌లో ప్రమాదకరంగా మారే హెహిదిహసన్ మిరాజ్‌ను సిరాజ్ తన సెకండ్ స్పెల్‌లో తొలిబంతికే ఔట్ చేశాడు. లిటన్‌దాస్‌ను కూడా జడ్డూ పెవిలియన్‌కు పంపడంతో బంగ్లా ఆత్మరక్షణలోపడింది. తౌహిద్ హృదక్ (16)తో కలిసి ఐదో వికెట్‌కు 42పరుగులు జోడించిన ముష్ఫికర్ బంగ్లా ఇన్నింగ్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. కానీ శార్దూల్ ఠాకూర్ వేసిన 37వ ఓవర్‌లో రెండో బంతికి తౌహిద్ ..గిల్ చేతికి చిక్కాడు. ముష్ఫికర్ కూడా బుమ్రా బౌలింగ్‌లో జడ్డూకు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఆఖర్లో మహ్మాదుల్లా ధాటిగా ఆడి బంగ్లాకు గౌరవ ప్రథమైన స్కోర్‌ను అందించాడు. మిడిల్ ఓవర్స్‌లో లైవ్‌అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ వేసి భారత బౌలర్లు ..చివర్లో చేతులు ఎత్తేయడంతో బంగ్లా 257రన్స్‌ను భారత్ ముందు నిలిపింది. టీంఇండియా బౌలర్లలో బుమ్రా, సిరాజ్ జడేజా రెండు వికెట్లు పడగొట్టారు. కుల్‌దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లు తలా వికెట్ తీశారు.



# నేడు హెచ్‌సిఏ అపెక్స్ కౌన్సిల్‌కు ఎన్నికలు

## బరిలో నిలిచిన నాలుగు ప్యానళ్లు

### ఉదయం 10 నుంచి 3 గంటలవరకు పోలింగ్

### సాయంత్రం 6 గంటలకల్లా ఫలితాలు వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 19:** హెచ్‌సిఏ అపెక్స్ కౌన్సిల్‌కు నేడు ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. హెచ్‌సిఏకు అధ్యక్షులు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి సంయుక్త కార్యదర్శి, కోశాధికారి సహ ఓకౌన్సిలర్‌ను ఎన్నుకోనున్నారు. 3గంటలకు పోలింగ్ ముగియనుండగా .సాయంత్రం 6గంటల్లోపు ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్ విఎస్ సంపత్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. కాగా హెచ్‌సిఏ అపెక్స్ కౌన్సిల్ ఎన్నికల బరిలో ప్రధానంగా నాలుగు ప్యానెల్స్ పోటీపడుతున్నాయి. జగన్‌మోహన్‌రావు ప్యానల్‌కు ప్రభుత్వం మద్దతుగా నిలవగా అమర్‌నాథ్ ప్యానల్‌కు శివలాల్‌యాదవ్, అర్షద్ ఆయూబ్‌లు దన్నుగా నిలిచారు. ఆగమ్‌రావు ప్యానల్‌ను వివేక్ వెంకటస్వామి నడిపిస్తున్నారు. పిఎస్ శ్రీనివాస్ ప్యానల్ స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీపడుతున్నారు.

**జగన్మోహన్‌రావుకే ఛాన్స్ ?**

హెచ్‌సిఏ ఎన్నికల్లోన్ల బిఆర్ఎస్ మద్దతుతో పోటీపడుతున్న జగన్‌మోహన్‌రావుకు గెలుపు అకకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. హెచ్‌సిఏలోని మెజార్టీ క్లబ్‌లు ఆయనే మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, ఎంఎల్‌సి కవితకు ఇప్పటికే మద్దతు ప్రకటించడంతో ఆయన ధీమాతో ఉన్నారు. కాగా శుక్రవారం జరగనున్న ఎన్నికల్లో 173మంది తమ ఓటు హకు వినియోగించుకోనున్నారు. సాధారణ మెజార్టీ సాధించాలంటే 87ఓట్లు అవసరం. హెచ్‌సిఏ ఓటర్ల జాబితాలో 40 ఇన్‌స్టిట్యూషన్స్, 9జిల్లాల అసోసియేషన్లు, 15మంది అంతర్జాతీయ క్రికెటర్లు ఉన్నారు. కాగా ప్రభుత్వ సూచనల మేరకు హెచ్‌సిఏ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే అనవాయితీ వస్తుంది. ఈసారి ఇనిస్టిట్యూషన్లు జగన్మోహన్‌రావుకే మద్దతుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. దీంతో అధ్యక్ష రేసులో జగన్మోహన్‌రావు అందరికంటే ముందంజలో ఉన్నారు.

# మాగ్నస్ క్లార్సన్‌ను ఓడించిన తంజావూరు కుర్రాడు కార్తికేయన్

**చెన్నై, అక్టోబరు 19:** గతంలో భారత్ నుంచి విశ్వనాతన్ ఆనంద్, హారికృష్ణలు మాత్రమే కార్లసన్‌ను ఓడించారు. తాజాగా మరో భారత కుర్రాడు వరల్డ్‌నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను మట్టి కరిపించాడు. భారత్‌లో చెస్ పేరుచేబితే టక్కున గుర్కొచ్చేంది విశ్వనాథన్ ఆనంద్. కానీ గత కొంతకాలంగా ఆనంద్‌తోపాటు యువ గ్రాండ్‌మాస్టర్లు విశ్వవేదికపై సంచలన విజయాలతో దూసుకు పోతున్నారు. ఇటీవలే వరల్డ్‌చెస్ ఛాంపియన్‌లో ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలవగా తాజాగా మరో భారత కుర్రాడు కార్తికేయన్ మురళి, వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను మట్టికరిపించాడు. విశ్వనాథన్ ఆనంద్, హారికృష్ణ తర్వాత కార్ల్‌సన్‌ను ఓడించిన మూడో భారతీయ చెస్ క్రీడాకారుడిగా రికార్డులకెక్కాడు. ఖతార్ వేదికగా జరగుతున్న ఖతార్ మాస్టర్స్‌లో భాగంగా ఏడోరౌండ్‌లో కార్తికేయన్ ..కార్ల్‌సన్‌ను ఓడించాడు. తమిళనాడులోని తాంజావూరుకు చెందిన 24 యేళ్ల ఈ కుర్రాడు ..నల్లపావులతో బరిలోకి దిగి వరల్డ్‌నెంబర్‌వన్‌ను మట్టి కరిపించాడు. గతంలో భారత్ నుంచి విశ్వనాథన్ ఆనంద్, హారికృష్ణ మాత్రమే కార్ల్‌సన్‌ను ఓడించారు.

# ఇప్పటి వరకు 107 బి-ఫామ్‌లు అందజేసిన సిఎం కెసిఆర్

## కెసిఆర్ నుంచి బిఫామ్ అందుకున్న కడియం శ్రీహరి

### అబ్రహాంకు బి-ఫామ్ ఇవ్వని కెసిఆర్...

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇప్పటి వరకు 107 మంది అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా మాజీ మంత్రి కడియం శ్రీహరి బీఫామ్ అందుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు బదులుగా కడియం శ్రీహరికి స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్‌ను కెసిఆర్ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రగతి భవన్‌కు వెళ్లిన శ్రీహరి బీఫామ్‌ను తీసుకున్నారు. తర్వాత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడా సిఎం కెసిఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్ తీసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో



కడియం శ్రీహరికి బిఫామ్ అందజేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

రాజకీయ పరిణామాలు రాష్ట్ర వ్యాప్తంగా అసక్తిరేపుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి అబ్రహం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ సొంత పార్టీలోనే అసమ్మతి తారా స్థాయికి చేరుకోవడం... ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ అన్నట్లు వార్ కొనసాగుతుంది. బిఆర్ఎస్ ప్రకటించిన లిస్ట్‌లో అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అబ్రహం పేరు ఉన్నా... ప్రస్తుతం ఆయనకు బిఫామ్ దక్కలేదు. అబ్రహాంకు కాకుండా వేరే అభ్యర్థికి బీఫామ్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అనుచరుడు విజేయుడుకు బీఫామ్ ఇచ్చే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలిసింది. మరోవైపు తెలంగాణ భవన్‌కు వచ్చిన అబ్రహాంను కలవకుండా కెటిఆర్ కారెక్కి వెళ్లిపోయారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

## రెండురోజులు తేలికపాటి వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇది వర్షాకాలం అయినప్పటికీ ప్రస్తుతం తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. వేసవిని మించిన వేడితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ చల్లని వార్త చెప్పింది. అండమాన్ సముద్రానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ ఉపరితల ఆవర్తనం వాయువ్య దిశగా కదులుతూ ఈ నెల 20వ తేదీ నాటికి బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో అల్పపీడనంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఆ ఫలితంగా రెండు రోజుల పాటు అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా రాష్ట్రంలోని ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 4 నుండి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉన్నాయి. ఆదిలాబాద్‌లో గరిష్టంగా 34.3 డిగ్రీలు, కనిష్టంగా 21 డిగ్రీలు, భద్రాచలంలో 35.4 డిగ్రీల నుండి 25 డిగ్రీలు, హాకీంపేట్‌లో 32.1 డ్గిఈల నుండి 19.9 డిగ్రీలు, దుండిగల్‌లో 32.7 డిగ్రీల నుండి 20.6 డిగ్రీలు, హన్మకొండలో 33 డిగ్రీల నుండి 21.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 33.4 డిగ్రీల నుండి 20.3 డిగ్రీలు, ఖమ్మంలో 36 డిగ్రీల నుండి 24 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.6 డిగ్రీల నుండి 22.3 డిగ్రీలు, మెదక్‌లో 34.2 డిగ్రీల నుండి 18.4 డిగ్రీలు, నల్లగొండలో 33.5 డిగ్రీల నుండి 22.4 డిగ్రీలు, నిజామాబాద్‌లో 34.9 డిగ్రీల నుండి 22.5 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 22.6 డిగ్రీలు రికార్డయ్యాయి.

# రాజాసింగ్ సస్పెన్షన్ ఎత్తేస్తారా?

## ప్రయత్నాలు ముమ్మరం చేసిన గోషామహల్ ఎమ్మెల్యే

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సస్పెన్షన్‌పై సంగ్దిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. రాజాసింగ్ సస్పెన్షన్ ఎత్తేస్తారా? లేదంటే కొనసాగిస్తారా? ఒకవేళ ఎత్తేస్తే టికెట్ అక్కడి నుంచే రాజాసింగ్ టికెట్ వస్తుందా? లేదంటే అసెంబ్లీ స్థానంలో మార్పు ఉంటుందా అన్న అంశాలు బిజెపి వర్గాల్లో హాట్‌టాపింగ్ మారాయి. మరోవైపు గోషామహల్ నియోజకవర్గంలో దివంగత మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ కుమారుడు విక్రంగౌడ్ తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు టికెట్ దక్కుతుందన్న సమయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు గందరగోళాన్ని సృష్టించాయి. రాజాసింగ్ సస్పెన్షన్ అధిష్టానం చూసుకుంటుందని, సస్పెన్షన్ ఎత్తేస్తే టికెట్ అంటూ వ్యాఖ్యలు చేయడంతో గోషామహల్ స్థానంపై సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే ముఖేష్‌గౌడ్ కుమారుడు గోషామహల్ స్థానం తనకే వస్తుందని తీవ్ర స్థాయిలోన ప్రచారం చేయడంతో పాటు పలు రకాల సేవా కార్యాక్రమాల్లో చేపట్టారు. నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో టికెట్ విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని వేచి చూస్తున్నారు.

అయితే రాజాసింగ్ పార్టీ మారుతారంటూ గతంలో ఊహాగానాలు వెలువడ్డాయి. బిఆర్ఎస్ పార్టీలో చేరుతారంటూ ఊహాగానాలు వెలువడ్డాయి. ఆ సమయంలో మంత్రి హరీష్‌రావును కలువడంతో మరింతగా వైరల్ అయింది. అయితే తాను పార్టీ వీడబోనని ప్రకటించారు.

# దివ్యాంగుల కోసం తొమ్మిదిన్నరేళ్లలో రూ.10,300 కోట్లు ఖర్చు చేశాం

## తెలంగాణలో అధిక పింఛన్లు... దివ్యాంగుల కృతజ్ఞత సభలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** దివ్యాంగుల కోసం గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో రూ.10,300 కోట్లు ఖర్చు చేసినట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. తెలంగాన భవన్‌లో నిర్వహించిన దివ్యాంగుల కృతజ్ఞత సభలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో కల్యాణలక్ష్మీ పథకంలో దివ్యాంగులకు రూ.2.50 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లను 3 నుంచి 4 శాతానికి పెంచామన్నారు. ప్రస్తుతం దివ్యాంగులకు రూ.4,016 పింఛనన ఇస్తున్నామని... కెసిఆర్ మళ్లీ సిఎం కాగానే దివ్యాంగులకు రూ.6,016 పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలిత చత్తీస్‌గఢ్‌లో దివ్యాంగులకు రూ.200, కర్ణాటకలో రూ.1,100 మాత్రమే పింఛన్ ఇస్తున్నారన్నారు. చత్తీస్‌గఢ్‌లో రూ.4వేలు పింఛన్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం... తెలంగాణలో ఇస్తుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రమైన గుజరాత్‌తో పింఛన్ రూ.600 నుంచి రూ.వెయ్యి మాత్రమే ఇస్తున్నట్లు తెలిపారు. నేడు ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్‌కు... గతంలో 11 సార్లు అవకాశం ఇచ్చినా రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో... ఫ్లోరోసిస్‌తో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లక్షన్నర మందికి అంగవైకల్యం వచ్చినట్లు విమర్శించారు.

# కనీస రాజకీయ అవగాహనలేని వ్యక్తి రాహుల్

- అబద్ధాలే వారి జీవితం.. మోసాలు చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య
- రాజాసింగ్ సస్పెన్షన్ పార్టీ అంతర్గత అంశం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి మోసాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2004లో బిఆర్ఎస్ పార్టీతో పొత్తుపెట్టుకుని ఢిల్లీలో, హైదరాబాద్‌లో అధికారంలో పాలు పంచుకున్న మీరు కాదా అంటూ ప్రశ్నించారు. ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకున్నారు? ఎవరితో ఎవరు కలిశారు అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు తెలియదని అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు అంత అమాయకులనుకుంటున్నారా అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంలో, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ చేరిన విషయం రాహుల్‌గాంధీకి తెలియదా అన్నారు. కెసిఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిని చేసిన విషయం రాహుల్‌కు తెలియదా అన్నారు. కెసిఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిని చేసిన విషయం రాహుల్‌గాంధీ మరిచారా అన్నారు. కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. అబద్దాలే వారి జీవతం అన్నారు. మోసాలు చేయడం కాంగ్రెస్ పార్టీ గుర్తుతో 2014 ఎన్నికలలో గెలిచిన తరువాత ఎనిమిది మంది 2018 ఎన్నికలలో గెలిచిన తరువాత 12 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం ఎవరు ఎవరికి బి టీం అవుతుందన్నారు. ఎవరికి ఓటు వేస్తే ఎవరికి ఓటు వేసినట్లు రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ఎమ్మెల్సీలు అందరు కట్టగట్టుకుని కాంగ్రెస్ పార్టీ లెజిస్లేటీవ్ పార్టీనే బిఆర్ఎస్‌లో విలీనమైన విషయం వాస్తవం కాదా అన్నారు. బిజెపి గురించి మాట్లాడే ముందు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ మొదట ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కిషన్‌రెడ్డి స్పందిచారు. రాజాసింగ్ సస్పెన్షన్ ఎత్తివేసే అంశం పార్టీ అంతర్గత అంశం అన్నారు. రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేస్తే పోటీ చేస్తారన్నారు. శుక్రవారం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాను కలుస్తున్నామన్నారు.

# 11 రోజుల్లోనే రూ.243 కోట్ల పట్టివేత

## విస్తుబోతున్న కేంద్ర ఎన్నికల సంఘం వర్గాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** తెలంగాణలో ఎన్నికల వేళ గురువారం ఉదయం నాటికే పోలీసులు పలు జిల్లాల్లో స్వాధీనం చేసుకున్న అన్నింటి విలువ రూ.243 కోట్లకు చేరింది. మొత్తంగా 11 రోజుల్లోనే రూ.243కోట్ల 76లక్షల 19వేల 296 కోట్లతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక నామినేషన్ల ఘట్టం,ప్రచారం,ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇంకా ఎంత మొత్తం స్వాధీనం చేసుకుంటారో కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణపై ఉత్సుకతతో ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రమంతటా చెక్‌పోస్టులకు తోడు ఎక్కడికక్కడ పోలీసులు బారికేడ్‌లు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. స్థానిక పోలీసులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 373 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 374 స్టాటిక్ సర్వైవలెన్స్ టీమ్‌లు, 95 అంతరాష్ట్ర చెక్‌పోస్టులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**రూ.26 కోట్ల విలువైన బంగారం, వెండి పట్టివేత**

**చిట్యాల,నల్లగొండ:** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై గురువారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 26 కోట్ల రూపాయలకు పైగా విలువగల బంగారం, వెండి లభ్యమయ్యింది. నార్కట్పల్లి సీఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో హైవే రోడ్డుపై నార్కట్‌పల్లి సిఐ మహేష్ చిట్యాల-2 ఎస్సై నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళుతున్న ఏపీ 39 టీజీ 8761 నెంబర్‌గల బొలెరోవాహనం, టిఎస్08యు జి 8122 నెంబర్‌గల బొలెరో వాహనాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈరెండు వాహనాల్లో సుమారుగా 40 కేజీల బంగారం,190 కేజీల వెండి పెట్టెల్లో,సంచుల్లో లభ్యమయింది. వీటి విలువ సుమారుగా 26 కోట్ల పైగా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ బంగారు, వెండి తరలినీపుకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఆ వాహనాల డ్రైవర్ల డ్రైవర్లు ఈశ్వర్ రంగారెడ్డి, అక్షిత్ వద్ద లేవు. బంగారు, వెండి ఆభరణాలున్న రెండు బొలెరో వాహనాలను నల్గొండలోని ఎన్నికల టాస్క్ ఫోర్స్ బృందానికి అప్పగించేందుకు పోలీసులు తరలించారు.

**ఘట్‌కేసర్‌లో రూ.2.50 లక్షలు, 615 చీరెలు స్వాధీనం**

**ఘట్‌కేసర్ :** ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీలో భాగంగా ఘట్‌కేసర్‌లో గురువారం పోలీసులు రూ.2.50 లక్షలు, 615 చీరెలను స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేపాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపుకు ట్రక్కులో ఏలాంటి పత్రాలు లేకుండా 615 చీరెలు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన రూ. 3లక్షల 26వేలు**

**మర్పల్లి :** మర్పల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మర్పల్లి రైల్వే గేట్ సమిపంలో పోలీసులు వాహానాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహానంలో ఎలాంటి రషిదు లేకుండా 3లక్షల 26వేల 920 రూపాయలు పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని. రెండు వాహానాల్లో తరలిస్తున్న డబ్బుని స్వాధీనపరుచుకోని డబ్బుని సిజ్ చేసినట్లు మర్పల్లి ఎస్.ఐ శ్రీదర్ రెడ్డి తెలిపారు. జహిరాబాద్‌కు చెందిన సందిప్, సదాశివపెట్ కు చెందిన దాస్థగిరిని అదుపులోకి వారు తెలిపారు.

# మామిళ్ల రాజేందర్ విఆర్ఎస్‌కు ఆమోదం

## త్వరలో బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల(టిఎన్జీఓ) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఇటీవల ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్ఎస్)కు దరఖాస్తు చేసుకోగా... గురువారం ప్రభుత్వం ఆమోదించింది. దీంతో ఆయన త్వరలో బిఆర్ఎస్‌లో చేరనున్నారు. సంగారెడ్డికి చెందిన రాజేందర్ వైద్య,ఆరోగ్య శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి ముదిరాజ్ సామాజికవర్గం వారికి ఒక్కరికి కూడా టికెట్ దక్కలేదు. దీంతో ఆ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల సిఎం కెసిఆర్ ఇదే సామాజిక వర్గానికి చెందిన రాజేందర్‌ను పిలుపించుకున్నారు. ఉద్యోగానికి రాజీనామా చేయాలని చెప్పడంతో వెంటనే ఆయన శుక్రవారం స్వచ్ఛంద పదవీ విరమణ(విఆర్ఎస్) కోసం వైద్య,ఆరోగ్య శాఖ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. 1987లో ఉద్యోగంలో చేరిన ఆయన మరో రెండేళ్ల సర్వీస్ ఉంది. ఈ క్రమంలో విఆర్ఎస్ దరఖాస్తుకు గురువారం ఆమోదం లభించింది. రాజేందర్‌ను పార్టీలో చేర్చుకుని సముచిత స్థానం ఇవ్వాలని సిఎం నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్‌తో యువజన సంఘాల నేత, తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.

# రూ.57 వేల కోట్ల జిఎస్టీ ఎగవేత

## 500 మంది అరెస్ట్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** గత మూడున్నరేళ్లలో 57 వేల కోట్ల రూపాయల మేర జీఎస్టీ ఎగవేసినట్లు డైరక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ గుర్తించింది. జీఎస్టీ ఎగవేతను గుర్తించేందుకు జీఎస్టీ ఇంటెలిజెన్స్ దేశ వ్యాప్తంగా నిఘా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ క్లైయిముల కేసులను కనుగొంది. గత మూడున్నరేళ్లలో వివిధ మార్గాల ద్వారా వందలాది మంది జీఎస్టీ ఎగవేతకు పాల్పడినట్లు బయటపడింది. దీంతో వీటికి సంబంధించి 500 మందిని జీఎస్టీ ఇంటెలిజెన్స్ అరెస్ట్ చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 2020 ఏప్రిల్ నుండి 2023 సెప్టెంబరు వరకూ 6,000 నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కేసులు గుర్తించారు. ఇందులో మొత్తం 57 వేల కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేత జరిగినట్లు నిర్ధారించారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 14 వేల కోట్ల రూపాయల విలువైన 1,040 నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కేసులు గుర్తించారు. ఇందులో ఇప్పటి వరకూ 91 మందిని అరెస్ట్ చేశారు.

# జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలట్ సౌకర్యం

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ సహా 5 రాష్ట్రాల్లో త్వరలో జరిగే ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టులు, మరియు 12 ఇతర విభాగాల ఉద్యోగులకు ఈసీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. ఎఫ్‌సీఐ, ఏఏఐ, పీఐబీ, హెయిర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్య ఆరోగ్యశాక, హెయిర్‌ఆర్‌టీసీ, పౌరసరఫరాల శ్రాఖ, బీఎస్ఎన్ఎల్, వార్తల సేకరణ కోసం ఈసీ కోసం నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి ఈసీఐ కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. వీరంతా నవంబర్ 7వ తేదిలోపు ఫారం-12డికి దరఖాస్తు చేయాలి. కొత్త ఓటర్లకు నెలాఖరు నుంచి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరగనుంది. ఈ ఏడాది రెండు విడతలుగా ఓటర్ల జాబితా ప్రకటించారు. 2023 జనవరి నుంచి కొత్తగా 40 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జనవరి 1 నుంచి 27 లక్షల 50వేలపైగా ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి తపాలా శాఖ ద్వారా ఓటర్ల చిరునామాలకే పంపించారు. ఆ తరువాత కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి సబంధించిన గుర్తింపు కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చారు. మిగిలిన వారి కార్డుల ముద్రణ పూర్తిచేసి పంపిణీ చేయనున్నారు.

# కానిస్టేబుల్ మెడికల్ టెస్టులు ఆపాలి

## టిఎస్ఎల్‌పిఆర్‌బికి హైకోర్టు ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19:** తెలంగాణలో కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ మెడికల్ టెస్టులు నిలిపివేయాలని టిఎస్ఎల్‌పీఆర్‌బికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కానిస్టేబుల్ నియామక ప్రక్రియపై టిఎస్ఎల్‌పిఆర్‌బి జిల్లా ఎస్పీలకు, కమిషనర్లకు హైకోర్టు స్పష్టం చేసింది. పలు ప్రశ్నలు తప్పుగా రావడంతో 4 మార్కులు కలపాలని హైకోర్టు కొన్ని రోజుల క్రితం ఆదేశించినా... నియామక ప్రక్రియ కొనసాగుతోందని పిటీషనర్లు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు మెడికల్ టెస్టులు వెంటనే నిలిపివేయాలని గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మెడికల్ టెస్టులు నిర్వహించొద్దని టిఎస్ఎల్‌పీఆర్‌బికిని హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో బోర్డు మళ్లీ ఆదేశాలు ఇచ్చే వరకు మెడికల్ టెస్టులు నిర్వహించొద్దని నియామక బోర్డు తెలిపింది.




## డిసెంబర్ 8న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు సన్నాహాలు

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తెలుగు, హిందీ ద్విభాషా చిత్రం ‘ఆపరేషన్ వాలెంటైన్’..తో హిందీలో అరంగేట్రం చేస్తున్నారు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌గా కన్పించనున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది.. ఈచిత్రం షూటింగ్ పూర్తి అని రాసి ఉన్న పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌లో టీం మొత్తం ఆనందంగా కన్పించింది.. మానుషి చిల్లర్ ఈచిత్రంతో తెలుగులో అరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె రాడార్ ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారు. దేశభక్తి నేపథ్యలో తెరకెక్కిన ఈచిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో తెరకెక్కించారు. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన నవదీప్‌ను కూడ పోస్టర్‌ను చూడవచ్చు. ఈచిత్రం డిసెంబర్ 8న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. భారతదేశం ఎన్నడూ చూడని అతిపెద్ద వైమానిక దాడుల్లో మన వైమానిక దళం హీరోలు, వారు ఎదుర్కొన్న సవాళ్లను చూపించే ఈచిత్రం పోస్టప్రొడక్షన్ పనులు జరుగతున్నాయి. ఈ విజువల్ వండర్‌ను భారీ కాన్వాయ్‌పై రూపొందిస్తున్నారు. ప్రతాప్ సింగ్ హడా ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శక్తి ప్రతాప్‌సింగ్ హడా, అమీర్‌ఖాన్, సిద్ధార్థ్ రాజ్‌కమార్ రైటర్లుగా పనిచేస్తున్నారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ నుంచి సందీప్ ముద్దా నిర్మించారు.. నందకుమారి అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.




## ‘హ్యాపీ ఎండింగ్’ లిరికల్ సాంగ్



టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్న యష్ పూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వ రావ్‌హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలిం స్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యోగేష్‌కుమార్, సంజయ్ రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తున్నారు..గురువారం ఓరి పిల్లగాడ.. లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఓరిపిల్ల గాడ ఓరకంట చూసి పోరా... అంటూ ఈపాట సాగింది..త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అజయ్ ఘోష్,విష్ణు, ఝాన్సీ, అనితచౌదరి, హర్ష్‌రోషన్, జియశర్మ, వంశీ నెక్కంటి, కెఎంఎం మణి, కమల్ తుము, శ్వేత నటిస్తున్నారు.



## విజయ్ దేవరకొండ మూవీ టైటిల్ ‘ఫ్యామిలీ స్టార్’

స్టార్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమాకు ఫ్యామిలీ స్టార్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈసినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు , శిరీష్ నిర్మిస్తున్నారు. దర్శకుడు పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీస్టార్ ఎస్వీసీ సంస్థలో నిర్మితమవుతునన 54వ సినిమా . ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. గురువారం టీజర్‌ను విడుద లచేశారు. ఇంట్లో పనులు చేసేఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవరకొండ కన్పించారు. ఈ టీజర్‌తో ఈసినిమా కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. సంక్రాంతికి గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోది.. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేయనున్నారు.

## తెలుగు ఫిలిం అండ్ టివి డ్యాన్సర్స్, డ్యాన్స డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

తెలుగు ఫిలిం అండ్ టివి డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ఎన్నికయ్యారు. తెలుగులో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్‌కు ఆయన కొరియోగ్రఫీ అందించారు. కన్నడలో సుదీప్ రారా రక్కమ్మ , హిందీలో సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీకీ జాన్‌లోమూడు పాటలకు కొరియోగ్రఫీ అందించారు.. పాన్‌ఇండియా స్థాయిలో క్రేజ్‌ను సొంతం చేసుకున్న జానీ మాస్టర్ ప్రమాణ స్వీకారానికి తమిల, కన్నడ, మలయాళ భాషల నుంచి డ్యాన్స్ డైరెక్టర్లు హాజరయ్యారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు , ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ కెఎల్ దామోదరప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈసందర భంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, పాత బాడీ కావొచ్చు, కొత్త బాడీ కావొచ్చు.. ఎవరైనా సరే యూనియన్ సభ్యుల మంచి



కోసం పనిచేయాలన్నారు. గతం గత: ఏంచేస్తే మంచిదో ఆలోచించాలన్నారు. నిర్మాతల మండలి అధ్యక్షు డిగా, వాణిజ్యమండలి కార్యదర్శిగా నా మద్దతు డ్యాన్సర్స్ యూనియన్‌కు, సభ్యులకు ఎల్లపుడూ ఉంటుందన్నారు.. ముక్కురాజు గారి కుటుంబ సభ్యులను పాతవాళ్లను తీసుకురావటం నాకు సంతోషంగా అన్పించిందన్నారు. అందరూ కలిసి ఉండాలని, పనిచేసుకోవాలన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈ రోజు మాకు ఇంత పేరు వచ్చిదంటే ముక్కురాజు మాస్టర్ దయ వల్లే అన్నారు. మేం పిలవగానే ఆయన వంశం నుంచి ఒకరు వచ్చారన్నారు. అందుకు ధన్యవాదాలన్నారు. మా యూనియన్ తరపున ఆయన వాసురాలికి చిరుకానుకగా రూ.లక్షలు అందజేస్తున్నామని తెలిపారు.. ఇవాళ యూనియన్ ఇంతస్థాయంలో ఉందంటే ఆయనే కారణమన్నారు. కార్యక్రమంలో మద్రాస్ డ్యాన్స్ యూనియన్ ప్రెసిడెంట్ దినేష్ మాస్టర్ మాట్లాడుతూ, జానీ ఇకపై వనక్కి తిరిగి చూడొ ద్దు... ముందు చూపుతో డ్యాన్స్ యూనియన్ సభ్యుల మంచి కోసం ఏం చేయాలని ఆలోచించు అన్నారు.మీతోపాటు సీనియర్లను కూడ తీసుకెళ్లాలని నా రిక్వెస్ట్ అని అన్నారు. బెంగళూరు నుంచి వచ్చిన డ్యాన్స్ డైరెక్టర్లు తదితరులు మాట్లాడారు.

## ‘రౌద్ర రూపాయ నమ:’ నుంచి వీడియో సాంగ్

బాహుబలి ప్రభాకర్ ప్రధాన పాత్రలో రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్న చిత్రం రౌద్ర రూపాయ నమ:’ ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం నుంచి సెకండ్ లిరికల్ వీడియో సాంగ్‌ను ప్రముఖ నటుడు సాయికుమా ర్ విడుదల చేశారు. తళుకు తళుకుమను తారా.. కులుకులొలుకు సితారా... అంటూ సాగే ఈ పాటను సురేష్ గంతుల రచించగా, జాన్ భూషణ్ స్వరపరించారు.. సాయికుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈచిత్రంలోని రెండు పాటలను చూశానని, ఒక డ్యూయెట్, మరొకటి ఐటమ్ సాంగ్ రెండూ చాలా బాగా తీశారన్నారు. బాహుబలి ప్రభాకర్ అద్భుతమైన పా త్రలో నటించిన ఈచిత్రం సక్సెస్ సాధించి పని చేసిన ప్రతిఒక్కరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ, సాయికుమార్ గారిచేతుల మీదుగా సాంగ్ విడుదల చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే విడుదలైన పాటకు మంచి స్పందన వస్తోందన్నారు. ఈసాంగ్‌ను కూడ పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నటుడు రఘు, మోహన సిద్ధి, దర్శకుడు పాలిక్, రైటర్ తోటపల్లి సాయినాథ్ తదితరులు మాట్లాడారు..






## మమ్ముటి ప్రధాన పాత్రలో ‘భ్రమయుగం’ షూటింగ్ కంప్లీట్

తమ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న ‘ భ్రమయుగం’ చిత్రీకరణ విజయవంతంగా పూర్తయిన విషయాన్ని నైట్ షిఫ్ట్ స్టూడియోస్ ఎంతో సంతోషంగా పంచుకుంది.. ఈ చిత్రం ఆగస్టు నుంచిఒట్టపాలెం, కొచ్చి, అతిరా పల్లి మొదలైన ప్రాంతాల్లో భారీస్థాయిలో చిత్రీకరణ జరుపుకుంది.. ఏకకాలంలో మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో 2024 ప్రారంభంలో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడు దల చేయాలనే లక్ష్యంతో యూనిట్ ఇపుడు నిర్మాణానంతర కార్యక్రమాల్లో పూర్తిగా నిమగ్నమైంది.. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ త్వరోలనే ఈచిత్రానికి సంబం దించిన ప్రచార కార్యక్రమాలను ప్రారంభించనుంది.. భారీ అంచనాలు నెలకొన ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన మమ్ముట్టి పోస్టర్ కు స్పందన వచ్చింది.. ఈచిత్రం కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో రూపొందుతోంది..



## విడుదలకు సిద్ధమైన ‘అధర్వ’

సస్పెన్స్, క్రైమ్ జానర్లకు ఎపుడూ ఆదరణ ఉంటుంది. అయతే ఆ జానర్‌తో యూత్‌కు నచ్చేలా రొమాంటిక్, లవ్ ట్రాక్‌ను జోడించి అన్ని రకాల ఎమోషన్స్‌తో తెరకెక్కించిన చిత్రం అథర్వ.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. ఈసినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్స్‌గా వ్యవహరిస్తున్నారు. అథర్వ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, సాంగ్స్, పోస్టర్లు ఇలా అన్నీ కూడ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి.. అథర్వ సినిమాలో క్లూస్ టీం విశిష్టతను, ప్రాముఖ్య తను చూపించేలా గ్రిప్పింగ్ కథనంతో అందరినీ ఆశ్చర్యపర్చబోతున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి.. ప్రస్తుతం ఈసినిమా సెన్సా ర్‌కు వెళ్లింది.. అధ్వర్య అవుట్‌పుట్ పట్ల దర్శక, నిర్మాతలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. తప్పకుం డా విజయం సాధిస్తుందనే నమ్మకంతో యూనిట్ ఉంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తన్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## పనిని పూజిస్తే దేవుడ్ని పూజించటమే..

ప్రియమణి, సంజయ్ సూరి మెయిన్ లీడ్‌గా సర్వం శక్తిమయం. అనే వెబ్ సిరీస్‌ను ప్రదీప్ మద్దాలి తెరకెక్కించారు. ఈవెబ్‌సిరీస్‌కు బివిఎస్ రవి కథను అందించారు. అంకిత్, వినయ్ చద్దా, కౌముదికే నేమని ఈ వెబ్‌సిరీస్‌ను సంయుక్తంగా నిర్మించారు. ఆహాలో ఇది ఈ నెల 20 నుంచి స్ట్రీమింగ్ కానుంది.. అష్టాదశా పీఠాల గురించి తిరుగుతుంది.. ఓ శ్రీమంతుడు తన సమస్యల పరిషాకరం కోసం కుటుంబంతో దక్షిణ భారతదేశంలోని శక్తిపీఠాలను దర్శించుకునే క్రమంలో ఏర్పడిన పరిస్థితులు, దేవుడి మీద కలిగిన నమ్మకం, అతనిలో వచ్చిన మార్పుల చుట్టూ కథనం తిరుగు తుంది.. ఈ వెబ్‌సిరీస్‌లో మొత్తం పది ఎపిసోడ్లు ఉంటాయి.. ఇక ఈ దసరా శరన్నవరాత్రలు ఉత్స వాల్లో అమ్మవారి దర్శనం జరగుతుంది.. మరోవైపు ఓటిటిలో ఇలా అష్టాదశ శక్తి పీఠాల మహత్యం చెప్పేలా వెబ్‌సిరీస్ రానుంది.. దీనికి సంబంధించి తాజాగా హైదరాబాద్‌లో మీడియాతో యూనిట్ మాట్లాడింది. బివిఎస్ రవి మాట్లాడుతూ, కోన వెంకట్‌గారు, కళ్యాణ్‌కృష్ణ, ఐఎస్ ఆఫీసర్ జయేష్ రంజన్‌గారు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిగారు అందించిన సపోర్ట్‌అంతా ఇంతా కాదన్నారు. వారివల్లే మేం 18 శక్తిపీఠాల గర్భగుడిలో మేం షూటింగ్ చేసుకునే అవకాశం కల్గిందన్నారు. అందుకు వారికి ధన్యవాదాలు అని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రదీప్ మద్దాళి,తనికెళ్ళ భరణి, హరీష్ శంకర్, సుబ్బరాజు, నిర్మాత కౌముది కె.నామాని,నిర్మాత విజయ్ చాడ, హేమంత్ మధుకర్, సిరాశ్రీ తదితరులు మాట్లాడారు.




## కళాహి మీడియా తొలి చిత్రం

ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషి రవి జంటగా నటిస్తున్న పిండం చిత్రాన్ని తొలిసారి దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న సాయికిరణ్ దైదా దర్శకత్వం వహించారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మాణా నంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది.. గురువారం ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హీరో శ్రీవిష్ణు ఆవిష్కరించి విజయాన్ని ఆశిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పిండం అనేది కంప్లీట్ హారర్ చిత్రంగా ఉండబోతోందని దర్శకుడు సాయికిరణ్ తెలిపారు. ఇంత భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవవరకూ చూడలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. టీజర్‌నుఅక్టోబర్ 30న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. నవంబర్‌లో చిత్రం రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత యశ్వంత్ తెలిపారు. శ్రీరామ్ హీరోగా నటిస్తున్నారు. ఖుషి రవి హీరోయిన్‌గా నటిస్తోంది.



# అమ్మవారిని తీర్చిదిద్దిన మహిళా శిల్పకారులు

కోల్‌కత్తా..దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. ఇక అక్కడి కుమర్‌తులి ప్రాంతం.. దుర్గామాత విగ్రహాల తయారీకి కేరాఫ్ అడ్రస్. సాధారణంగా విగ్రహాల తయారీ అంటే పురుషులే ఎక్కువగా కనిపిస్తారు. కానీ దుర్గామాత విగ్రహాలకు నెలవైన ఈ ప్రాంతంలో అరుదుగా కొందరు మహిళలూ తారసపడతారు. అయితే కుటుంబ నేపథ్యం ఉన్నా వీరు ఈ రంగంలోకి రావడం అంత సులభం కాలేదు. మహిళలన్న కారణంతో వీరిని విగ్రహ తయారీకి అనుమతించలేదు. అయినా వివక్షను బద్దలుకొట్టుకొని మరీ ఈ రంగంలోకి అడుగుపెట్టి ఈ అతివలు.. తమ స్వహస్తాలతో అమ్మకు అందమైన రూపమిస్తున్నారు. దేశంలోనే కాదు.. వీరి కళానైపుణ్యం విదేశాలకూ పాకింది.



అందుకే ఏటికేడు వివిధ రాష్ట్రాల నుంచే కాదు విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. మరి, ఈ దసరా ఉత్సవాల సందర్భంగా తమ స్వహస్తాలతో అమ్మవారిని తీర్చిదిద్దిన ఆ మహిళా శిల్పకారుల గురించి ప్రత్యేక కథనం తెలుసుకుందాం...

**ఒక్క రోజు గడువిచ్చారు......** దుర్గామాత విగ్రహాల తయారీలో నిమగ్నమైన తన తండ్రిని చూస్తూ పెరిగింది మాలాపాల్. ఈ క్రమంలో తానూ ఈ కళపై ఇష్టం పెంచుకుంది. ఈ మక్కువ తోనే ఒక్కోసారి విగ్రహతయారీ నేర్చుకుందామని మర్క్‌షాకి వెళ్లడానికి ప్రయత్నించేది మలా. కానీ మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో ఆమెను వర్క్‌షాప్‌లోకి వెళ్లనిచ్చేవారు కాదు ఆమె కుటుంబ సభ్యులు. ఇరుగుపొరుగు వారు. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. అయితే అంతలోనే ఆమె తండ్రి అనారోగ్యంతో కన్నుమూయడంతో తన సొదరుడితో కలిసి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించు కుందామె. ఒకసారి ఒక వ్యక్తి తమకు ఒక్క రోజులోనే విగ్రహం తయారుచేసివ్వమని అడిగారు.కాస్త కష్టమే అయినా దాన్నే నేను సవాలుగా తీసుకున్నా. అనుకున్న సమయానికి అనుకున్నట్లుగా విగ్రహం తయారుచేసిచ్చా. విగ్రహ తయారీ మరింత అందంగా కుదరడంతో అందరికీ నా పనితనం అర్థమైంది. అప్పటిదాకా నన్ను విమర్శించిన వారూ ప్రోత్సహించడం ప్రారంభించారు. అంటోన్న మాలా.. ప్రస్తుతం అమ్మవారి విగ్రహాల్ని వినూత్నంగా తీర్చిదిద్దుతున్నారు.

**ఇంటికి పెద్ద కొడుకై.....** కుమర్‌తులి ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దుర్గామాత విగ్రహ తయారీ కళాకారుల్లో హేమంత్ కుమార్ పాల్ ఒకరు. అయితే తన తర్వాత తన ఇద్దరు కొడుకులకు ఇందులో శిక్షణ ఇవ్వాలనుకున్నారాయన, కానీ వారికి ఆసక్తి లేకపోవడంతో తన కూతురు చీనాపాల్‌ని అడిగి చూశారు. అలా నాన్న కోరిక మేరకు స్కూల్ మానేసి ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె. గత పాతికేళ్లగా ఒంటి చేత్తో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు పెద్ద కొడుకుగా కుటుంబ బాధ్యతల్నీ తానే మోస్తున్నా నంటున్నారామె. 1994లో నాన్న పోయాక పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టా. అయితే అంతకంటే ముందు తరచూ స్టూడియోకొచ్చి నాన్న తయారుచేసిన పాత విగ్రహాలు పరిశీలించే దాన్ని. మట్టి ముద్ద తయారుచేయడం దగ్గర్నుంచి.. ముఖం, ఇతర శరీర భాగాల తయారీ గురించి నేర్చుకున్నా. మొదట్లో నాన్నలా విగ్రహాల్ని అందంగా తీర్చిదిద్దగలనా అన్న సందేహం కలిగింది. కానీ రాన్రానూ ఈ భావన పూర్తిగా తొలగిపోయింది. అయితే ఈ విగ్రహాల తయారీలో పలు సవాళ్లూ ఉన్నాయి. ఒక్కోసారి డేట్స్ కుదరకపోవడం, కష్టమర్లు పెట్టిన గడువు తేదీ దగ్గరపడడం, వర్షాకాలంలో విగ్రహాలు తేమకు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవ డం..ఇవన్నీ క్రమంగా అధిగమిస్తూ ముందుకు సాగా. ఇక ఈ వృత్తిలోకొచ్చిన తొలినాళ్లలో కొంతమంది.. ఆడవాళ్లు దేవతామూర్తుల్ని తాకకూడదు. మగాళ్లలా ప్రతిమను అందంగా తీర్చిదిద్దలేరు. అన్న మాటలు వినిపించేవి. కానీ అవన్నీ నేను పట్టించు కోలేదు కాబట్టే పాతికేళ్లుగా ఈ రంగంలో రాణించగలుగు తున్నా.. అంటోన్న చీనా.. ఎత్తైన విగ్రహాల్ని కూడా మట్టి, వెదురు.. వంగటి సహజసిద్ధ మైన పదార్థాల తోనే తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. దుర్గామాత విగ్రహాలే కాదు.. గణ పతి, ఇతర దేవతా మూర్తుల విగ్ర హాలూ ఆమె చేతిలో రూపొందు తున్నాయి. తన శిల్పకళా నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులు అందుకున్న చీనా.. ప్రత్యేక వర్క్‌షాప్స్ ఏర్పాటుచేస్తూ.. పిల్లలకు, ఔత్సాహికులకు విగ్రహ తయారీకి సంబంధించిన మెలకువలు నేర్పుతున్నారు.



**అమ్మే గురువు ....** ఓవైపు శిల్పకళా వృత్తిలోకి ఆడవాళ్లు రాకూడదంటూ సమాజం ఆంక్షలు విధిస్తుంటే కంచీపాల్ కుటుంబంలోని ఆడవాళ్లు తరతరాల నుంచీ ఇదే రంగంలో కొనసాగడం గమనార్హం. చిన్న వయసు నుంచే తన తల్లి అర్చనాపాల్‌వద్ద విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్న కంచి.. ప్రస్తుతం కుమర్‌తులి ప్రాంతంలోని పురుష శిల్పకళాకారులకు గట్టిపోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. తల్లిదండ్రుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఒంటి చేత్తో తన విగ్రహ తయారీ కేంద్రాన్ని నడపడమేకాదు.. ఇంటి బాధ్యతల్నీ భుజాలకెత్తుకుంది. ప్రస్తుతం విగ్రహ తయారీ దగ్గర్నుంచి, మా కేంద్రంలో పనిచేసే కార్మికుల పనితీరును పర్యవేక్షించడం, ఆర్థిక లావాదేవీలు.. వంటివన్నీ నేను చూసుకుంటున్నా ఈ రంగంలోకొచ్చిన కొత్తలో చాలామంది నన్ను నిరుత్సాహపరచాలని చూశారు. కానీ నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న సంతృప్తి ముందు ఆ మాటలేవీ నాపై ప్రభావం చూపలేకపోయాయి. అయినా విగ్రహాల తయారీకి నైపుణ్యాలుంటే చాలు. కానీ ఆడమగ అన్న తేడా ఎందుకు చూపుతారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. అంటోన్న కంచి.. తాను తయారుచేసిన విగ్రహాల్ని మన దేశంలోని వివిధ రాష్ట్రాలకే కాదు.. ఆస్ట్రేలియా వంటి దూర దేశాలకూ పంపిస్తున్నారు.

**సింగిల్ మదర్‌గా...** మాలా, చీనా, కంచీ పాల్‌లకు విగ్రహ తయారీ అంటే అది వారి రక్తంలోనే ఉంది కానీ కకోలీపాల్‌కు పె ళ్లయ్యే దాకా ఈ శిల్ప కళ పెద్దగా పరిచయం లేదు. అందులో మెలకువలూ తెలియవు. అయినా అత్తారింట్లో అన్నీ నేర్చు కొని.. ప్రస్తుతం అమ్మ వారి విగ్రహ తయారీ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుందామె.



బెంగాళ్ నదియా జిల్లాలోని కృష్ణానగర్‌కు చెందిన ఆమె.. కుమర్‌తులి ప్రాంతానికి చెందిన ఓ శిల్పకారుడని వివాహం చేసుకుంది. ఆ తర్వాతే విగ్రహ తయారీ నేర్చుకున్నానంటోన్న కకోలీ.. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయాకే పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టానంటోంది. పెళ్లయ్యాక నా భర్త ప్రోత్సాహంతోనే విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కానీ ఆయన పోయాక కుటుంబ బాధ్యతలన్నీ నామీదే పడ్డాయి. నిజానికి ఈ నైపుణ్యాలే కష్ట సమయంలో నాకు ఉపాధి మార్గం చూపాయనిపిస్తుంది. ఆ అమ్మవారి దయ వల్లే ప్రస్తుతం నా ఇద్దరు బిడ్డల్ని ఏలోటూ లేకుండా పెంచగలుగుతున్నా. అయితే విగ్రహ తయారీ కోసం మాకంటూ ప్రత్యేకంగా ఓ స్టూడియో లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంటోన్న కకోలీ. ప్రస్తుతం దుర్గామాత, గణపతి విగ్రహాలతో పాటు ఇంట్లో పూజల సమయంలో ప్రతిష్ఠించుకునే చిన్న చిన్న దేవతామూర్తులకూ తన స్వహస్తాలతో హంగులబద్దుతున్నారు. ❑

## నేటి అలంకరణ

# శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



" ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీం ఘనాంత విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మా చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళీదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగు తుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం :** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం :** 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైననమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి దద్దోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

# కండిషనర్ రాస్తున్నారా?




ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలు తుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

# ప్రకృతితో మమేకమైన బతుకమ్మ

**పూర్వ కాలంలో ప్రకృతితో మమేకమై తమ చుట్టుపక్కల దొరికే పూలన్నింటినీ సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చేవారు. ఆ బతుకమ్మను ఆడి తర్వాత నీటిలో నిమజ్జనం చేసేవారు. అయితే ప్రస్తుతం కాలం మారిపోయి.. మనకు బజార్లో దొరికే పూలతోనే బతుకమ్మ తయారు చేసేసి ఆడుకుంటున్నాం.**

ఒక రకంగా చూస్తే బతుకమ్మకు ప్రకృతిపరంగానూ ప్రాముఖ్యం ఉంది. వర్షాకాలం బాగా వర్షాలు పడి, పూలు విరగబూసి ఉంటాయి. ఆ పూలలో చాలా ఔషధ గుణాలూ ఉంటాయి. ఈ పూలన్నింటినీ తెచ్చి బతుకమ్మ ఆడి నీటిలో కలపడం వల్ల వాటిలోని ఔషధ గుణాలు నీటిలో కలుస్తాయి. ఇలా మన పెద్దవాళ్లు వాళ్లకు తెలియకుండానే ప్రకృతి తమకోసం అందించిన సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించుకునే వారు. ఇంతకీ విషయానికొస్తే.. బతుకమ్మ తయారు చేయడానికి ఈ పువ్వా ఆ పువ్వా అని లేకుండా.. గడ్డి పువ్వు దగ్గర్నుంచి మన చుట్టూ దొరికే ప్రతి పువ్వూ ఉపయోగించ వచ్చు. అయితే సాధారణంగా మన పెద్ద వాళ్లు.. కొన్ని రకాల పూలను తప్పనిసరిగా ఉపయోగించేవాళ్లు. అవేంటంటే..



**తంగేడు...** తంగేడు పువ్వప్పునే.. గౌరమ్మ.. తంగేడు కాయప్పునే.. అంటూ ఓ బతుకమ్మ పాట కూడా ఉంది. దీని ద్వారానే తెలిసిపోతోందిగా బతుకమ్మ తయారు చేయడంలో తంగేడు పూలకున్న **ప్రత్యేకత ఏంటో..** మన దగ్గర ఎన్ని రకాల పూలున్నా.. తంగేడు పువ్వు లేకపోతే బతుకమ్మ పూర్తవనట్టే అంటారు. కొంతమంది.. బతుకమ్మలో కనీసం ఒక్క తంగేడు పువ్వైనా తప్పనిసరిగా ఉండాల్సిందేట. పచ్చని రంగులో మెరిసిపోయే ఈ పువ్వు బతుకమ్మకు చక్కని రంగునిస్తుంది.

**గునుగు..** దీన్నే గునుక పువ్వు అని కూడా అంటారు. తెల్లగా, పొడుగ్గా ఉండే ఈ పువ్వునూ బతుకమ్మ తయారీలో ఎక్కువగా వాడతారు కేవలం తెల్లని పూలనే కాదు.. వాటికి రంగులద్ది రంగురంగుల పూలనూ బతుకమ్మలో వాడటం చాలాచోట్ల కనిపిస్తుంది. దీనిక ఇరంగు ఎలా అద్దాలంటే.. ముందుగా పూలను తీసుకొని వాటిని మధ్యకు విరుచు కోవాలి. పైభాగాన్ని బతు కమ్మ మధ్యలో వేయ డానికి ఉప యోగించు కోవచ్చు. కాడతో సహా ఉన్న కింది భాగాన్ని పేర్చడానికి ఉపయో గించాలి. మనకు కావాల్సిన రంగులో కొద్దిగా నీళ్లు పోసి, వాటిలో పూలను రుద్దాలి. దీంతో ఆ రంగు పూలకు అంటు కుంటుంది. వీటిని కాస్త ఆరబెట్టి ఆ తర్వాత ఉపయోగించు కోవచ్చు.






**పట్టుకుచ్చు పువ్వు ...** వీటినే కొన్ని చోట్ల సీతమ్మ జడ పూలు అని కూడా అంటారు. వెల్వెట్ క్లాత్‌లా చాలా మృదువుగా కనిపించే ఈ పూలు మంచి రంగుతో అందంగా మెరిసిపోతుంటాయి. బతుకమ్మలో పేరిస్తే మంచి శోభని స్తాయి.



**బంతి....** బతుకమ్మ పండగొచ్చిందంటే చాలు.. బంతి పూలతోనే శోభంతా.. పండగలో చాలామంది ఎక్కువగా ఈ పూలనే ఉపయోగిస్తూ ఉంటారు. పల్లెల నుంచి పట్టణాల వరకూ ఎక్కడైనా ఇట్టే దొరికే ఈ పూలు ముద్దగా, అందంగానూ ఉంటాయి. వీటిలోని వివిధ రకాల రంగులను వేర్వేరు వరుసల్లో ఉపయోగిస్తారు.




**చామంతి...** బతుకమ్మ తయారు చేయడంలో బంతి తర్వాత స్థానం చామంతిదే. ఈ సీజన్‌లో బాగా దొరికే పూలు ఇవే కాబట్టి వీటిని బతుకమ్మలో ఎక్కువగా వాడుతుంటారు.



**మందార...** ఎర్రటి మందార బతుకమ్మకు చక్కటి శోభను తీసుకొస్తుంది. ఒకే రెక్కతో ఉండే మందారాన్నైతే అన్నింటికంటే పైవరుసలో, ముద్ద మందారాన్నైతే కాంబినేషన్‌ని బట్టి బంతిపూలకు పై వరుసలో లేదా కింద ఉపయోగిస్తూ ఉంటారు.



**గులాబీ..** మందార పూలు దొరకకపోతే మంచి కాంబినేషన్ కోసం గులాబీలను కూడా ఉపయోగించుకోవచ్చు.



**గన్నేరు..** వీటిని కూడా బతుకమ్మ తయారీలో ఉపయోగించవచ్చు. మద్దగా ఉండే పూలైతే ఇంకా అందంగా ఉంటాయి.



**నందివర్ధనం...** తెల్లతెల్లని నందివర్ధనంతో అలంకరించిన బతుకమ్మ చక్కటి సువాసన వెదజల్లడమే కాదు.. అందంగానూ కనిపిస్తుంది. అందుకే నందివర్ధనాన్ని ఎక్కువమంది బతుకమ్మ కోసం వాడుతూ ఉంటారు.



**కూరగాయ పూలు...** మామూలు పూలతో పాటు కూరగాయ మొక్కలైన గుమ్మడి, బీర, సొర కాయలాంటి పూలను కూడా ఉపయోగిస్తారు. .. వీటితోపాటు గడ్డిపూలు, చిట్టిచామంతి పూలు, జిల్లేడు పూలు, స్వర్ణ గన్నేరు, కాశీరత్నం పూలు, కలువపూలు, ఇలా మనకు నచ్చిన పూలు కూడా బతుకమ్మ అలంకరణలో ఉపయోగించుకోవచ్చు. ❑



# వేపకాయ బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

**ఈ రోజు నైవేద్యం :** సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.**(వేపకాయ బతుకమ్మ)**



## చెలి చిట్కాలు

మెంతిపొడిలో కాసిని నీళ్లు కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గుముఖం పడతాయి. ❑

# చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..

**గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంట కాలు** చేసు కోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయి నప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించు కోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసు కోవడం వల్ల అవి రుచించక పోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించ కునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.




**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. ◆ కొంతమంది పిండికలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑

# కొబ్బరి సేమియా పాయసం

**కావలసిన పదార్థాలు :** కొబ్బరి పాలు - ఒక కప్పు, సేమియా-అరకప్పు, యాలకుల గింజలు- అర టీ స్పూను, నీరు-పావు కప్పు, జీడిపప్పు తరుగు- 2 టేబుల్ స్పూన్లు, కుంకుమపువ్వు కాడలు-2, బెల్లం 2 టేబుల్ స్పూన్లు.

**తయారు చేసే విధానం :** కడాయిలో కొద్దిగా నెయ్యివేసి సేమియా దోరగా వేగించి పక్కనుంచాలి. మరో కడాయిలో కొబ్బరిపాలు పోసి వేడియేయాలి. తర్వాత అందులో నీరు, బెల్లం వేసి అడుగంటకుండా గరిటతో తిప్పుతూ ఉండాలి. రెండు నిమిషాలయ్యాక సేమియా వేసి ఒక పొంగు రాగానే చిటికెడు ఉప్పు వేసి మంట తగ్గించాలి. సేమియా చిక్కబడ్డాక జీడిపప్పు, కుంకుమపువ్వు కలిపి దించేయాలి. ఆ పాయసం మినప వడలతో కాంబినేషన్ బాగుంటుంది.❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.